

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రభుత్వం, సీమెన్స్, డిజైన్టెక్ ఒప్పందం చేసుకున్నాయి. సీమెన్స్ కూడా ఎలాంటి ఫిర్యాదు చేయలేదే? సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా ఎందుకు చేర్చలేదు? ఒక్క రూపాయి అయినా పక్కదారి పట్టిందని నిరూపించగలిగారా? నాలుగేళ్లలో ఏ ఒక్కరోజైనా నోటీసు ఇవ్వలేదు. కోర్టులో సమాధానం చెప్పలేకపోతున్నారు. ఒప్పందం చేసుకున్న సీమెన్స్ను కోర్టు పరిధిలోకి ఎందుకు తీసుకురావట్లేదు? - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అదుపు తప్పింది: వర్ల 3

జగన్‌ను వెంటాడుతున్న ఓటమి భయం : పయ్యావుల 5

నేడు రాజమండ్రి జైల్లో చంద్రబాబును కలవనున్న పవన్, బాలకృష్ణ, లోకేష్ 8


# 'బాబుతో నేను'





## ప్రారంభించిన అచ్చెన్నాయుడు

అమరావతి చైతన్యరథం: అక్రమ కేసులో అరెస్టయి, రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా పార్టీ నేతలు సంఘీభావ కార్యక్రమం ప్రారంభించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పార్టీ జాతీయ కార్యాలయంలో 'బాబుతో నేను' అనే సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు యనమల రామకృష్ణుడు, పయ్యావుల కేశవ్, టీడీ జనార్ధన్, రెడ్డివారి శ్రీనివాస్ రెడ్డి, పొంగూరు నారాయణ, పంచుమర్తి అనూరాధ, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, పుత్తా నరసింహారెడ్డి, బోర్ల రామాంజనేయులు, ఏవి రమణ, దారపనేని నరేంద్రబాబు, ఆచంట సునీత, పర్చూరు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర వ్యాప్తంగా బాబుతో నేను దీక్షలు 2

# న్యాయం దక్కేంత వరకు పోరాటం: లోకేష్

## మద్దతు తెలిపిన నేతలకు యువనేత ధన్యవాదాలు



- నిరాహార దీక్ష చేస్తే హత్యాయత్నం కేసులా
- జగన్ భయానికి ఇదే నిదర్శనం
- ధర్నా చౌక్‌లోనూ నిరసనలకు అనుమతివ్వరా?

రాజమహేంద్రవరం చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుపై న్యాయం దక్కేంత వరకూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన తనయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంటింటికీ వెళ్లి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేవరకూ తమ పోరు ఆగదన్నారు. చంద్రబాబుకు మద్దతుగా గొంతెత్తిన దేశంలోని వివిధ రాజకీయ పక్షాల నేతలకు 7

# సీఐడీ కస్టడీ పిటిషన్‌పై 18 వరకు విచారణ వద్దు

ఏసీబీ కోర్టుకు హైకోర్టు ఆదేశం 7



# నా మిత్రుడు చంద్రబాబు గొప్ప పోరాట యోధుడు

- చేసిన అభివృద్ధి, సంక్షేమమే ఆయనకి రక్ష
- లోకేష్‌కి ఫోన్ చేసి ధైర్యం చెప్పిన సూపర్ స్టార్ రజనీకాంత్

రాజమహేంద్రవరం చైతన్యరథం: తన మిత్రుడు చంద్రబాబు ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పరితపించే గొప్ప పోరాట యోధుడని, ఈ తప్పుడు కేసులు..అక్రమ అరెస్టులు ఆయనని ఏం చేయలేవని తలైవా, సూపర్ స్టార్ రజనీకాంత్ ధీమా వ్యక్తంచేశారు. బుధవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి ఫోన్ చేసి పరామర్శించిన రజనీకాంత్ ధైర్యంగా ఉండాలని సూచించారు. తనకు ఆత్మీయ మిత్రుడైన చంద్రబాబు తప్పు చేయరని, చేసిన మంచి పనులు, నిస్వార్థమైన ప్రజా సేవ, ఆయనను క్షేమంగా బయటకు తీసుకొస్తాయని పేర్కొన్నారు.



## మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం

హైదరాబాద్‌లో కదం తొక్కిన ఐటీ ఉద్యోగులు

విప్రో సర్కిల్ నుంచి వేలాది మందితో ప్రదర్శన 8

చేసిన తప్పులు, వాస్తవాలు కప్పిపుచ్చడానికే

# పాతకథనే కొత్తగా వల్లె వేసిన సజ్జల, సంజయ్



- మీడియా ముందు సకల శాఖల సజ్జల, సీఐడీ చీఫ్ సంజయ్ వక్రభాష్యాలు
- డిజైన్ టెక్ సంస్థ ఎండీ కన్వేల్కర్ వాస్తవాలు బయటపెట్టడంతో ప్రభుత్వం, సీఐడీకి ముచ్చెమటలు
- ఈడీ విచారణలో వాస్తవాలు వెల్లడించామని కన్వేల్కర్ చెప్పడం వారికి మింగుడు పడటంలేదు
- సీఐడీ, సజ్జల చేసిన ఆరోపణల్ని, వాటికి సంబంధించిన వాస్తవాలను బయటపెడుతున్నాం

స్పందించే ధైర్యం వారికి ఉందా: ఆనంద్ బాబు సవాల్ 4

చైతన్యరథం

# రాష్ట్ర వ్యాప్తంగా 'బాబుతో నేను' దీక్షలు



అమరావతి చైతన్యరథం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ ప్రధాన కేంద్రాల్లో పార్టీ నాయకులు, శ్రేణులు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. "బాబుతో నేను" పేరుతో నిర్వహించిన రిలే నిరాహర దీక్షల్లో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. నల్ల జెండాలు పట్టుకొని 'సైకో పోవాలి - సైకిల్ రావాలి',



'డౌన్ డౌన్ జగన్' అంటూ నినాదాలతో హోరెత్తించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో కుట్రలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు చేస్తున్న దీక్షా శిబిరాలను జనసేన, సీపీఐ, సీపీఎం, లోక్ సత్తా, ఎమ్మార్పీఎస్, జై భీం పార్టీల నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. దీక్షా శిబిరం వద్ద ఏర్పాటు చేసిన బోర్డుపై చంద్రబాబు



అక్రమ అరెస్టుపై సామాన్య ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఇలాఉంటే పలు నియోజకవర్గాల్లో రిలే నిరాహార దీక్షలను పోలీసులు అడ్డుకున్నారు. పలువురు టీడీపీ నేతలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ

**చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రాల్లో సామూహిక రిలే నిరాహార దీక్షలు**

**పలు చోట్ల నేతల గృహనిర్బంధాలు, కార్యకర్తల అరెస్టులు**

**పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు**



రోజు ఉదయం నుంచే పలువురు టీడీపీ నేతలను గృహనిర్బంధం చేశారు. అయినప్పటికీ టీడీపీ నేతలు పలువురు ప్రభుత్వ నిర్బంధాలను తప్పించుకుని తమ నిరసనలను కొనసాగించారు.

సాలూరులో చంద్రబాబుని అరెస్టుకు నిరసిస్తూ ఒక కార్యకర్త గుండు గీసుకుని నిరసన తెలిపారు. విశాఖలో నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును హౌస్ అరెస్ట్ చేశారు. రిలే నిరాహార దీక్షలో



పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి, పల్లా శ్రీనివాస్ ను పోలీసులు అడ్డుకున్నారు. పాలకొల్లులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడును మూడు రోజుల నుంచి గృహ నిర్బంధం చేయగా తప్పించుకొని రిలే నిరహారదీక్షలో పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలని ప్రార్థిస్తూ టీడీపీ నేత ప్రవీణ్ కుమార్ రెడ్డి తన నివాసం నుంచి తిరుమలకు పాదయాత్రగా వెళ్లారు. ఈ రిలే నిరహార దీక్షలలో పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనందబాబు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, ఎన్.ఎండి ఫరూక్, కొల్లు రవీంద్ర,



వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, జ్యోతుల నెహ్రూ, కె.ఎస్ జవహర్, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ళ నారాయణ, నెట్టెం రఘురాం, తెనాలి శ్రావణ్ కుమార్, జీవీ ఆంజనేయులు, మల్లెల రాజశేఖర్ గౌడ్, బి.టి నాయుడు, బి.కె పార్థసారథి, గొల్ల నరసింహాయాదవ్, పులివర్తి వెంకట మణి ప్రసాద్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా




శ్రీనివాసరావు, గణబాబు, వేగుళ్ళ జోగేశ్వరరావు, ఆదిరెడ్డి భవాని, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహన్ రావు, పయ్యావుల కేశవ్, నియోజకవర్గ ఇంఛార్జులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్, నియోజకవర్గ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జులు తదితరులు పాల్గొన్నారు.








**తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో 'బాబుతో నేను' కార్యక్రమంలో భాగంగా సంతకాలు చేసి చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతున్న పార్టీ నేతలు**

















# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అదుపు తప్పింది: వర్ల

- సత్తెనపల్లిలో టీడీపీ కార్యకర్త మెడపై డీఎస్పీ మోకాలితో తొక్కిపెట్టడం హేయమైన చర్య
- టీడీపీ కార్యకర్తలపై పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి లాఠీతో స్వైర విహారం
- అత్యుత్సాహం చూపిస్తున్న అధికారుల చిట్టా బయటికి తీసి భరతం పడతాం
- ఏం సాధించారని సిట్ కార్యాలయంలో స్వీట్ల పంపిణీ?
- మేం అధికారంలోకి రాగానే పేర్ని నాని, అమర్నాథ్, అంబటి రాంబాబులకు జైలులో చిప్పకూడు తినిపిస్తాం



అమరావతి చైతన్యరథం: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అదుపు తప్పిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారులకు సరైన సమయంలో గుణపాఠం చెబుతామన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా జీవనం స్తంభించేలా వైసీపీ వ్యవహరించింది. రాష్ట్రంలో ఏం జరుగుతోందో విజ్ఞులు గ్రహించాలి. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అదుపు తప్పింది. ప్రజాస్వామ్యాన్ని అదుపుచేసే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో సత్తెనపల్లిలో ఒక టీడీపీ కార్యకర్త మెడపై డీఎస్పీ మోకాలితో తొక్కిపెట్టడం హేయమైన చర్య అన్నారు. అత్యుత్సాహం చూపిస్తున్న అధికారుల చిట్టా బయటికి తీసి వారి భరతం పడతామని హెచ్చరించారు. చంద్రబాబును నంద్యాల నుంచి వాహనంలో రోడ్డు మార్గాన విజయవాడ సిట్ కార్యాలయానికి తీసుకు వస్తున్నప్పుడు పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరం. కొందరు పోలీసు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో వారు ప్రభుత్వ ఉద్యోగులో, జగన్‌కు తాబేదారులో అర్థం కావడం లేదు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సత్తెనపల్లి లో అందోళనకు దిగిన కార్యకర్తలపై డీఎస్పీ, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరం. సత్తెనపల్లి డీఎస్పీని సస్పెండ్ చేసి, ఆయనపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. సత్తెనపల్లి డీఎస్పీపై డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డికి ఫిర్యాదు చేద్దామంటే ఆయన జగన్ సేవలో తరిస్తున్నారు. అమెరికాలో పోలీస్ అఫీసర్ అలెగ్జాండర్ ఇలా చేసినందుకు అతడిని 66 ఏళ్ళు జైలు శిక్ష విధించారు. మరి సత్తెనపల్లి డీఎస్పీకి ఎన్ని సంవత్సరాలు శిక్ష విధించినా తక్కువేనని వర్ల అన్నారు.

### లాఠీతో స్వైర విహారం చేసిన పల్నాడు ఎస్పీ

చంద్రబాబు అరెస్టు సందర్భంగా టీడీపీ కార్యకర్తలు నిరసన తెలియజేయడానికి రోడ్డుపైకి వస్తే పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి తన లాఠీతో స్వైర విహారం చేశాడు. టీడీపీ కార్యకర్తల్ని గొడ్డును బాదినట్లు బాదాడు. ఇతర పోలీసులు ఆపమంటున్నా వినకుండా, కనికరం అనేదే లేకుండా పశువులను కొట్టినట్లు కొట్టాడు. ఇతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇంతటి అత్యుత్సాహం చూపించిన పోలీస్ అఫీసర్లపై డీజీపీ ఏం చర్యలు తీసుకుంటారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వారి నాయకుడిని చూడటానికి రోడ్డుపైకి వస్తే వారిని పశువులను కొట్టినట్లు కొడతారా? మీరు పోలీసులా, జగన్ తాబేదారులా అని వర్ల ప్రశ్నించారు. హంతకులు, ముద్దాయిలు, నేరస్తులు, దోపిడీ దొంగలు, బందిపోటు దొంగలు, ఫ్యాక్షనిస్టులను వదిలేసి తమ నాయకుడిని అరెస్టు చేశారని నిరసన తెలియజేయడం కోసం, ఆ నాయకుడిని చూద్దామని రోడ్లపైకి వచ్చినవారిపై ఇంతటి అఘాయిత్యమా? రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అంకితమైన మనిషి, ఎంతోమంది రైతు బిడ్డల్ని అమెరికాకు పంపించి ప్రయోజకులను చేసిన నాయకుడికి, ఎంతో మంది పేద బిడ్డల్ని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా మార్చి వారి జీవితాల్ని సంతోషమయం చేస్తే తప్పా? ఏం నేరం చేశాడని చంద్రబాబుకు శిక్ష? ఏ బ్యారెక్ లో చంద్రబాబునాయుడుగారు ఉన్నారో అదే బ్యారెక్ లో కారకులను వేయిస్తాం. వదిలేది లేదు. భరతం పడతామని వర్ల స్పష్టం చేశారు.

### మంత్రులు, మాజీ మంత్రుల లెక్కలు తేలుస్తాం

చంద్రబాబును అరెస్టు చేస్తే ఓ మహిళా మంత్రి స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చుతూ రోడ్డుపై నృత్యం చేయడాన్ని బట్టి ఆమెకు చంద్రబాబుపై ఎంతో ద్వేషం ఉందో అర్థమైంది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నాయకుడు చంద్రబాబు సతీమణి గురించి ఆ మహిళా వెకిలి మంత్రి తప్పుగా మాట్లాడతారా? మా పార్టీ అధినేత సతీమణి భువనేశ్వరి పట్ల మీరు చూపించిన వెకిలితనం జుగుప్సాకరంగా ఉంది.

ఈ మహిళా మంత్రి చరిత్ర బయటికి తీశాం. చెన్నైలో ఎన్ని ఆస్తులు కొన్నారో దస్తావేజులతో సహా సేకరించాం. పూనమల్లై హైవే దగ్గర ఎన్ని ఎకరాల భూములు కొన్నారో అన్ని వివరాలు మా వద్ద ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో ఆమెను జైలుపాలు చేస్తాం. మంత్రులు అమర్నాథ్, అంబటి రాంబాబు, మాజీమంత్రి పేర్ని నాని చిట్టాలు కూడా మా వద్ద వున్నాయి. మేం అధికారంలోకి రాగేనే వారికి కూడా రాజమండ్రి జైలులో చిప్ప కూడు తినిపిస్తామని వర్ల స్పష్టం చేశారు.

### న్యాయస్థానాలో ధర్మమే గెలుస్తుంది

ఏం సాధించారని సిట్ అధికారులు కార్యాలయంలో స్వీట్లు పంచుకుంటారు? జగన్ కొట్టేసిన రూ.43 వేల కోట్లు రికవరి చేశారనా. హుందాగా వ్యవహరించాల్సిన ముఖ్యమంత్రి.. చంద్రబాబును జైలుపాలు చేసిన అధికారులను పిలిచి వారికి స్వీట్లు తినిపించడం సబబా? రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ లో ఉన్న చంద్రబాబును చూసి జగన్ సంతోషిస్తున్నారు. ఈ సంతోషం ఎక్కువ కాలం నిలవదని జగన్ గ్రహించాలి. జగన్ వ్యవహారశైలి చాలా అభ్యంతరకరంగా ఉంది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా.. గురుగోవింద్ సింగ్ సూక్తులు ప్రస్తావిస్తూ అన్ని ప్రయత్నాలు చేసినా న్యాయం కనుచూపుమేర లేకుంటే ఇక కత్తి పట్టడమే. పోరాటానికి ఇదే సరైన సమయం.. అంటూ ట్వీట్ చేశారు. దీనిని వర్ల రామయ్య వివరణ ఇస్తూ తెలుగుదేశం పార్టీ న్యాయబద్ధంగా పోరాడే పార్టీ. ధర్మాన్ని మేం నమ్ముకున్నాం. న్యాయస్థానాలో ధర్మమే గెలుస్తుంది. టీడీపీ తప్పక విజయం సాధిస్తుంది, అధికారంలోకి వస్తుంది, మీ భరతం పడుతుంది. తప్పు చేసిన అధికారులందరికీ తగిన గుణపాఠం చెబుతుందని స్పష్టం చేశారు.

## చంద్రబాబు విజన్ స్కిల్ డెవలప్మెంట్.. జగన్ విజన్ కిల్ డెవలప్మెంట్

- రాజకీయంగా ఎదుర్కోలేకే చంద్రబాబుపై అక్రమ కేసులు
- నందమూరి రామకృష్ణ మండిపాటు



పామర్రు (చైతన్యరథం): రాజకీయంగా ఎదుర్కోలేకే చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారని నందమూరి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పామర్రులో నిర్వహించిన టీడీపీ నేతల దీక్షలో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు విజన్ స్కిల్ డెవలప్మెంట్.. జగన్ విజన్ కిల్ డెవలప్మెంట్ అని విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్లో ఎలాంటి కుంభకోణం లేకపోయినా.. చంద్రబాబు అరెస్ట్ లక్ష్యంగా అక్రమ కేసు నమోదు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ ఆరాచకాలను ప్రజలతో కలిసి ఎదుర్కొంటామన్నారు.




వైద్య సౌకర్యాలు

గ్రామీణ ప్రజల వైద్య సౌకర్యాలు మెరుగు పరచడం కోసం 30, 50 మరియు 100 పడకల ఆసుపత్రులకు రూపకల్పన చేసిన అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి.జనార్థన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

మన చంద్రన్న
అభివృద్ధి, సంక్షేమ విజనరీ




మహా ప్రస్థానం
ఆస్పత్రుల్లో చనిపోయిన వారిని స్వస్థలాలకు ఉచితంగా తరలించేందుకు అంబులెన్స్ సేవలు 2017 జూన్‌లో ప్రారంభించారు మన చంద్రన్న

- టి.డి. జనార్థన్

ప్రజారోగ్యానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

206 99% హామీల అమలు అంటే ఇదేనా?




అందరికీ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

నేడు
లబ్దిదారులకు కోత విధించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎంఆర్ఐ, ఇతర రక్త పరీక్షలు నిర్వహించలేని దుస్థితి.

నమ్మించి ప్రజలను నట్టేట ముంచిన నయవంచకుడు జగన్‌రెడ్డి

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై

## ఢిల్లీ పెద్దలు ఎందుకు స్పందించడం లేదు: అయ్యన్నపాత్రుడు

**ఏపీలో జరుగుతున్న పరిణామాలు కనిపించడం లేదా అని నిలదీత**

**ఇంత జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని ప్రశ్న**



విశాఖపట్నం: తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్‌పై కేంద్ర పెద్దలు ఎందుకు స్పందించడం లేదని టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఢిల్లీలోని పెద్దలకు కనిపించడం లేదా? అని నిలదీశారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో కేంద్ర పెద్దలకు తెలియదా? ఓ రాష్ట్రంలో ఏం జరుగుతుందో చూడరా? అన్నారు. జీ20 సదస్సు వల్ల ఏం ఉపయోగమన్నారు. ఏపీలో వ్యవస్థలన్నీ దిగజారిపోయాయన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్ర పెద్దలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. ఏపీకి కేంద్రం ఇచ్చే నిధులను జగన్ పక్కదారి పట్టిస్తున్నారని, అయినప్పటికీ ఢిల్లీ పెద్దలు మాట్లాడటం లేదన్నారు. నిధులు పక్కదోవ పట్టడం వారికి కనిపించడం లేదా? అన్నారు. తన నలభై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి దారుణ పరిస్థితిని ఎప్పుడూ చూడలేదన్నారు.

## విచారణ ఎదుర్కోలేక డొంక తిరుగుడు వ్యవహారం: కనకమేడల



అమరావతి: చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు ప్రభుత్వం వారం రోజులు సమయం కోరడం సాగదీత ధోరణే అని టీడీపీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ న్యాయస్థానంలో విచారణ ఎదుర్కోలేక ఎందుకు డొంక తిరుగుడుగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. న్యాయ ప్రక్రియను కూడా అడ్డుకోవాలని జగన్మోహన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. చంద్రబాబు నిజాయితీ నిరూపణకు మరో రెండు రోజులు ఆలస్యం కావొచ్చు కానీ, చేసిన తప్పులు నుంచి జగన్మోహన్ రెడ్డి తప్పించుకోలేరని హెచ్చరించారు. న్యాయ వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఈ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందన్నారు. కక్షసాధింపు, జగన్ కళ్ళల్లో ఆనందం కోసం ప్రభుత్వ వ్యవస్థల్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. దేశ రాజకీయాల్లో ఈ తరహా వ్యక్తిగత కక్షసాధింపు చర్యలు ఇప్పటి వరకూ లేవన్నారు. ముందుగా ఎన్నికలకు వెళ్లబోమని చెప్పే ధైర్యం జగన్ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. వైసీపీ నేతలు అంటు న్నట్లుగా కేసులో ఏమీ లేని చంద్రబాబుకే జీవితకాల శిక్ష పడితే... జగన్, విజయసాయిలపై ఉన్న కేసులకు ఎన్ని జీవితాలు కావాలి అని కనకమేడల రవీంద్ర కుమార్ విమర్శలు గుప్పించారు. ప్రజాక్షేత్రంలో నూకలు చెల్లినందున.. ఎన్నికల్ని ఎదుర్కోలేక చేసే పిరికిపంద చర్యలివి అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద సాగిలపడి, ఏదో రకంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడి మళ్లీ గెలవాలనే కుట్రలు పన్నుతున్నారని కనకమేడల ఆరోపించారు.

### చేసిన తప్పులు, వాస్తవాలు కప్పిపుచ్చడానికే

# సజ్జల, సంజయ్ పాతకథనే కొత్తగా వల్లె వేశారు

అమరావతి చైతన్యరథం: స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి సకల శాఖలు చూసే సజ్జల రామకృష్ణారెడ్డి, సీఐడీ చీఫ్ సంజయ్ మీడియా ముందుకొచ్చి పసలేని పాతపురాణమే వల్లించారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని, తప్పుడు ఆరోపణలతో కుట్రపూరితంగా చంద్రబాబుని జైలుకు పంపారని, డిజైన్ టెక్ సంస్థ ఎండీ వికాస్ కన్వేల్కర్ వాస్తవాలతో కూడిన వివరాలు బయటపెట్టారు.. అలానే ప్రాజెక్ట్ అమల్లో డిజైన్ టెక్ సంస్థ చేసిన చెల్లింపుల వివరాలను కూడా ఆయన బహిర్గతపరిచారు.. దాంతో ఏంచేయాలో పాలుపోక, ఒకరిపై ఒకరు పోటీలు పడి సజ్జల, సంజయ్ పాతకథనే కొత్తగా వల్లె వేసే ప్రయత్నం చేశారని ఆనంద్ బాబు తప్పుబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐడీ చీఫ్ సంజయ్ సాయంత్రం 5 గంటలకు విలేకరులతో మాట్లాడతాడని చెప్పారు. కానీ అతని స్థానంలో సజ్జల వచ్చి డ్రాయింగ్ మాస్టర్ పిల్లలకు పాఠాలు చెప్పినట్టు ఉన్నవి లేనివీ పోగేసి పాత అంశాలనే కొత్తగా చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆయన తర్వాత సంజయ్ మీడియా ముందుకొచ్చి చంద్రబాబు ఏమైనా స్పెషలా అంటూ వ్యంగ్యంగా మాట్లాడాడు. సంజయ్, జగన్ రెడ్డి, ఈ ప్రభుత్వం చంద్రబాబుని జైల్లో పెట్టి శునకానందం పొందినంత మాత్రాన ఆయన స్థాయి తగ్గదు. సీఐడీ రిమాండ్ రిపోర్ట్‌లోని పేజీ నెం-21లో ప్రాజెక్ట్ అమలుకు కేటాయించిన డబ్బు దుర్వినియోగం అయినట్టు చూపించలేకపోగా, డబ్బు ఎటునుంచి ఎటుపోయిందనేది కూడా స్పష్టం చేయలేక పోయారు. సీఐడీ చీఫ్ సంజయ్, డీజీపీ ఇద్దరూ ఒకే వంటకం వండి వార్చే ప్రయత్నం చేసి నగుబాటుకు గురయ్యారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి కేబినెట్ అనుమతి తీసుకోలేదని సంజయ్ చెప్పారు. ఐఏఎస్ అధికారి గిరిధర్ సిఫార్సుతో ఏర్పాటైన కార్పొరేషన్ కు 2015లో నాటి టీడీపీ ప్రభుత్వ కేబినెట్ అప్రూవల్ లభించింది. తరువాత నిధుల విడుదల జరిగింది. కార్పొరేషన్ ఎప్పుడు ఏర్పాటైందో తెలుసుకోకుండా సంజయ్ మాట్లాడటం సిగ్గుచేటని ఆనంద్ బాబు అన్నారు.

### సజ్జల ఎక్కడినుంచి వచ్చాడో చెప్పాలి..

### చెంచిరెడ్డి పదవులపై స్పందించాలి

గంటా సుబ్బారావుకి మూడు పదవులు ఇచ్చారని సంజయ్ చెప్పుకొచ్చారు. సుబ్బారావు పదవులపై మాట్లాడే అర్హత సీఐడీ అధికారి అయిన సంజయ్‌కు ఉందా. అలా అయితే ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పని చేసే చెంచిరెడ్డికి ఈ ప్రభుత్వం ఎన్ని పదవులిచ్చిందో సంజయ్‌కు తెలియదా? ప్రొఫెసర్ అయిన చెంచిరెడ్డికంటే సుబ్బారావు వందరెట్లు నయం. సాక్షిలో పనిచేసిన సజ్జల చెప్పినట్టు సంజయ్ వినడం లేదా? సుబ్బారావుని కేవలం శిక్షణా కార్యక్రమాల పర్యవేక్షణకు పరిమితం చేస్తూ టీడీపీ ప్రభుత్వం చాలా స్పష్టంగా జీవోలో పేర్కొంది. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆయనకు ఎలాంటి ప్రమేయం లేదు. ఈ విషయం తెలియకుండా సంజయ్ మాట్లాడటం హాస్యాస్పదం.



ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజలకు క్విడ్ ప్రోకో, షెల్ కంపె నీలు, మనీ ల్యాండరింగ్ వంటి పదాలు పరిచయం చేసింది.. వాటి అర్థాలు తెలియచేసింది జగన్ రెడ్డి, వైసీపీ నేతలేనని సంజయ్ గ్రహిస్తే మంచిది. ఏ షెల్ కంపెనీల ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ నిధులు పక్కదారి పట్టాయంటే సంజయ్ నుంచి సమాధానం లేదు. మొత్తం ప్రాజెక్ట్‌లో ఏపీ ప్రభుత్వం, సీమెన్స్ సంస్థ, డిజైన్ టెక్ లు మాత్రమే భాగస్వాములైతే షెల్ కంపెనీలు ఎక్కడినుంచి వచ్చాయో సంజయ్ చెప్పాలి. ఇలా సమాధానం లేని అనేక ప్రశ్నలకు సీఐడీ చీఫ్ సంజయ్ పొంతనలేని సమాధా నాలు చెప్పి ముఖం చాటేశాడని ఆనంద్ బాబు విమర్శించారు.

### సీఐడీ చీఫ్ ఆరోపణలు.... టీడీపీ వెల్లడించిన వాస్తవాలు

**1. ఆరోపణ : నిధులు దుర్వినియోగం అయ్యాయి.**

**వాస్తవం :** రాష్ట్రంలో 36 టీఎస్‌డీఐ (టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్)లు, 6 సీవోఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)లు కేంద్రాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో భాగస్వామి అయిన డిజైన్ టెక్ సంస్థకి జగన్ రెడ్డి ప్రభుత్వంలో సీనియర్ అధికారి అర్జా శ్రీకాంత్ ప్రశంసాపత్రం ఇచ్చి ధృవీకరించారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పరిధిలోని శిక్షణా కేంద్రాలన్నింటినీ సీమెన్స్-డిజైన్ టెక్ సంస్థలనుంచి సంబంధిత కాలేజీలకు హ్యాండ్ హోల్డింగ్ పీరియడ్ తర్వాత అప్పగించడం కూడా జగన్ రెడ్డి హయాంలో ఆగస్టు-2021 నుంచే జరిగింది. ఐఐఐటీ ఇడుపులపాయలో ఇన్‌స్టిట్యూట్‌కు అన్ని రకాల పరికరాలు, సాఫ్టవేర్‌లు సక్రమంగా సరఫరా అయ్యాయని, పూర్తిగా పని చేసే స్థితిలో ఉన్నాయని లిఖితపూర్వకంగా సదరు ట్రిపుల్ ఐటీ వారు లేఖ కూడా ఇచ్చారు. లేఖతో పాటు పరికరాల వివరాలను ధృవీకరిస్తూ స్టాక్ రిజిస్టర్లపై సంతకం కూడా చేశారు. ఇంత స్పష్టంగా శిక్షణా కేంద్రాల వివరాలు..వాటిలోని పరికరాలు.. సాఫ్ట్ వేర్ కళ్లముందు కనిపిస్తుంటే అవినీతికి స్థానం ఎక్కడుందో సీఐడీ చీఫ్ సమాధానం చెప్పాలి.

**2. సీఐడీ ఆరోపణ : స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కు కేబినెట్ అనుమతి లేదు**

**వాస్తవం :** స్కిల్ కార్పొరేషన్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వ కార్యదర్శి గిరిధర్ అర్మానే నోట్ పంపితే...ప్రధాన కార్యదర్శి చర్యలు ప్రారంభించారు. 2014లో కార్పొరేషన్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఐఏఎస్ అధికారి గిరిధర్ నేడు కేంద్ర రక్షణశాఖలో కీలకపాత్రలో ఉన్నారు. బిజినెస్ మాన్యువల్ గురించి గిరిధర్ కంటే సీఐడీ చీఫ్ సంజయ్‌కు ఎక్కువ తెలుసా?

**3. సీఐడీ ఆరోపణ : ప్రైవేట్ వ్యక్తికి మూడు పదవులు ఇచ్చారు**

వాస్తవం: కొత్తగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఒక వ్యక్తే ఉన్నాడు. అతనికి బాధ్యతలు అప్పగించారు. గంటా సుబ్బారావుకి బాధ్యతలు అప్పగించేటప్పుడు జీవోలో స్పష్టంగా చెప్పారు. పాలనా పరమైన నిర్ణయాలు, ఆర్థికపరమైన నిర్ణయాల్లో ఎటువంటి జోక్యం ఉండదని, కీలకమైన నిర్ణయాల్లో ఆయన ప్రమేయముండదని కూడా చెప్పారు. కేవలం శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి మాత్రమే ఆయన జోక్యం ఉంటుందని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు.

**4. సీఐడీ ఆరోపణ : షెల్ కంపెనీల ద్వారా నిధులు దారి మళ్లించారు**

వాస్తవం : టీడీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థలతో మాత్రమే. అలాంటప్పుడు షెల్ కంపెనీలతో లావాదేవీలు ఎలా జరిగాయో సీఐడీ చీఫ్ చెప్పాలి. జీఎస్టీ పన్ను ఎగవేతకు సంబంధించిన సమస్య, డిజైన్ టెక్ సంస్థ వ్యక్తిగత వ్యవహారం. దానితో ప్రభుత్వానికి ఏం సంబంధమని స్వయంగా డిజైన్ టెక్ ఎండీ వికాస్ కన్వేల్కరే అంటున్నారు. కొన్ని కంపెనీలు కొన్ని నకిలీ ఇన్‌వాయిస్‌లను రూపొందించి జీఎస్టీ పన్ను క్రెడిట్‌ను క్లెయిమ్ చేస్తాయి. ఏదైనా కంపెనీ పన్ను చెల్లించకుంటే ఏపీ ప్రభుత్వం ఎలా బాధ్యత వహిస్తుందో సీఐడీ చెప్పాలి. మా వైపు నుండి మేము 371 కోట్ల మొత్తాన్ని విడుదల చేశాము, దానిలోనే అవసరమైన జీఎస్టీ పన్ను సొమ్ము కూడా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం కట్టాల్సిన పన్ను బాధ్యత అక్కడితో ముగుస్తుంది. ఈ చిన్న విషయం తెలియకుండానే సంజయ్ సివిల్ సర్వీస్ అధికారి అయ్యారా?

**5. సీఐడీ ఆరోపణ : హవాలా ద్వారా నిధుల మళ్లింపు**

**వాస్తవం :** రిమాండ్ రిపోర్టులో ఎక్కడా చంద్రబాబు పేరులేదు. అలానే ఆయన కుటుంబ సభ్యులు లేదా వారికి చెందిన కంపెనీలలో ఎవరికీ లింక్ చేసేలా మనీ ట్రయల్ జరిగినట్టు సీఐడీ ఎక్కడా సాక్ష్యాలను సమర్పించలేదు. రిమాండ్ రిపోర్ట్ లోని 21వ పేజీ 10వ పేరాలో కూడా ఇలా రాసారు... అస్పష్టంగా నగదుగా డ్రా చేయబడిన, వికాస్ ఖాన్విల్కర్ ద్వారా పార్క్ చేసిన ముగింపు డబ్బులను నిర్ధారించాల్సిన అవసరం ఉంది.. అని. డబ్బు జాడ ఇప్పటివరకు నిర్ధారణ కానప్పుడు నిధుల దుర్వినియోగం జరిగిందని ఎలా ఆరోపిస్తారు.. దాన్ని చంద్రబాబుకి ఎలా లింక్ చేస్తారు?

**6. సీఐడీ ఆరోపణ : ఫైల్స్ మాయం అయ్యాయి**

**వాస్తవం :** గతంలో జీవో నెం-8 కి సంబంధించిన నోట్ ఫైల్ పోయిందన్నారు. ఇప్పుడు జీవో- 4 కు సంబంధించిన నోట్ ఫైల్ పోయిందంటున్నారు. ఇప్పుడు జీవోలు అందుబాటులో ఉన్నాయి. అవి ఇచ్చిన అధికారులు అందరూ వైసీపీ ప్రభుత్వంలోనే కీలక స్థానాల్లో ఉన్నారు. అజయ్ కల్లం రెడ్డి, ప్రేమచంద్రారెడ్డిని ఎందుకు విచారించరు? వాటికి సంబంధించి ఏది అడిగినా వారు వివరణ ఇస్తారు. నోట్ ఫైల్స్ మాయం అయ్యాయని చెప్పడం ఉత్త బుకాయింపు తప్ప మరోటికాదు. ఈ ప్రభుత్వమే వాటిని దాచి పనికి రాని ఆరోపణలు చేస్తోంది. టీడీపీ నేత, మాజీ మంత్రి అచ్చెన్నాయుడుని కావాలనే ఈ కేసులో ఇరికించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

**7. సీఐడీ ఆరోపణ : టెండర్లు లేవు**

**వాస్తవం :** స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో 90 శాతం సీమెన్స్ సంస్థ గ్రాంట్‌పై ఆధారపడి ఉంది. కాబట్టి నాటి ప్రభుత్వం ఏదైనా గ్రాంట్‌గా స్వీకరిస్తున్నప్పుడు టెండర్లను ఫ్లోట్ చేయాల్సిన అవసరం లేదు. ఈ సాఫ్ట్‌వేర్ సీమెన్స్ యొక్క పేటెంట్ సాఫ్ట్‌వేర్. జగన్‌రెడ్డి బైజూస్‌తో ఒప్పందం చేసుకున్నప్పుడు టెండర్లు పిలిచారా? బైజూస్ రవీంద్రన్‌ని, కంటెంట్ అందించిన అతని విశాల హృదయం, దాతృత్వాన్ని అభినందించిన జగన్ బైజూస్ సంస్థ దివాళా తీయడంపై బాధ్యత వహిస్తాడా?

**8. సీఐడీ ఆరోపణ : జీవోలకు, ఒప్పందాలకు పొంతన లేదు**

వాస్తవం : సీమెన్స్ సంస్థ తన ఖరీదైన సాఫ్ట్‌వేర్‌ను 95 నుండి 97 శాతం డిస్కౌంట్‌లతో ప్రభుత్వాలకు, యూనివర్సిటీలకు విక్రయించి వారి ద్వారా యువతకు శిక్షణను ఇచ్చి తమ సాఫ్ట్‌వేర్ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక దేశాలతో పాటు మన దేశంలోని అనేక రాష్ట్రాలలో ఈ కార్యక్రమం చేపట్టింది. ఏమీ లేకుండానే ఏదో జరిగిందంటూ విపరీత భాష్యాలు చెప్పి కొందరు అధికారులతో బలవంతంగా స్టేట్‌మెంట్లను ఇప్పించి దీనిపై వ్యాఖ్యానాలు చేయడం హాస్యాస్పదం అవుతుంది.

వాస్తవాలను కప్పిపుచ్చి, చేసిన తప్పుని అడ్డగోలుగా సమర్థించుకోవడానికే సజ్జల, సీఐడీ చీఫ్ సంజయ్ మీడియా ముందు వక్రభాష్యాలు పలికారు. వాస్తవాలపై విచారణ చేయాల్సిన సీఐడీ రాజకీయ పార్టీలా పనిచేస్తుంటే, సీఐడీ చీఫ్ సంజయ్ కులాలను దృష్టిలో పెట్టుకొని ఏదేదో మాట్లుడుతున్నాడు. పోలీస్ అధికారి పోలీసులా పనిచేయాలి గానీ అతనికి సంబంధం లేని విషయాలు అవసరమా? చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గమని డిజైన్ టెక్ ఎండీ చెప్పినందునే సజ్జల, సంజయ్ ఇద్దరూ మీడియా ముందుకొచ్చారు. ప్రజల భవిష్యత్ కు భరోసా ఇస్తూ చంద్రబాబు, యువగళం పాదయాత్రతో యువతను చైతన్యం చేస్తూ లోకేశ్ బలపడుతున్నారన్న అక్కసుతోనే ప్రభుత్వం తప్పుడు కేసుల్ని తెరపైకి తెచ్చింది. నాలుగున్నరేళ్లు కొండలు తవ్వితవ్వి చివరకు ఎలుక తోకలోని ఈకను కూడా పీకలేని వారు, ఎన్నికల ముంగిట ఏదో జరిగిందనడం ముమ్మాటికీ కుట్రపూరితం, కక్షసాధింపు కాక మరేమిటని ఆనంద్ బాబు ప్రభుత్వాన్ని, సీఐడీని మీడియా సమక్షంలో నిలదీశారు.

# జగన్‌ను వెంటాడుతున్న ఓటమి భయం

## - అందుకే చంద్రబాబు అక్రమ అరెస్ట్ : పయ్యావుల -

- సీమెన్స్‌ను ప్రతివాదిగా ఎందుకు చేర్చలేదు
- ప్రశ్నించేవాళ్లందరినీ అరెస్ట్ చేస్తారా
- జగన్ చేసిన తప్పుడు పనితో వచ్చే ఎన్నికల్లో వైసీపీ 2, 3 స్థానాలకే పరిమితం కానుంది
- బాబుపై కక్షతోనే తప్పుడు మార్గంలో జగన్
- దిగజారుతున్న ప్రభుత్వ ప్రతిష్ట నుంచి ప్రజల దృష్టి మళ్లింపునకే ఈ కుట్రలు
- చంద్రబాబుతో ఆగరు.. ఇంకా చాలా అరెస్టులుంటాయి
- అంతిమంగా తెలుగుదేశాన్ని నిర్వీర్యం చేయాలన్నదే జగన్ లక్ష్యం



అమరావతి చైతన్యరథం: నానాటికీ ప్రజల్లో తనపై, తన ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత, దిగజారి పోతున్న తన ప్రతిష్టను నిలబెట్టుకోవడానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయించి జైలుకు పంపించారని శాసనసభ ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మన్ పయ్యావుల కేశవ్ విమర్శించారు. పెరిగిన ధరలు, పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు.. మహిళలపై అఘాయిత్యాలు.. యథేచ్ఛగా జరుగుతున్న దోపిడీ, అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి, టీడీపీని అస్థిరపర్చాలన్న కుట్రలో భాగంగానే జగన్ రెడ్డి ఈ దురాగతానికి పాల్పడ్డాడని న్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది ఒక శిక్షణ విశ్వవిద్యాలయం లాంటిదని పదేపదే చంద్రబాబు చెబుతుండే వారన్నారు. వేలాది నాయకుల్ని చంద్రబాబు తయారుచేశారు. అంతకు పదింతలు సుశిక్షితులైన సైనికుల్లాంటి కార్యకర్తలు తెలుగుదేశానికి అండగా ఉన్నారు. రేపు జరగబోయే రాజకీయ రణక్షేత్రంలో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో జగన్ రెడ్డిని ఎదుర్కోవడం ఖాయం.. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని మట్టికరిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

### తెలుగుదేశాన్ని నిర్వీర్యం చేయాలన్న కుట్రతప్ప..మరేమీలేదు

వైసీపీ నేతలే మావాడు అనుకున్నట్టే చంద్రబాబుని జైలుకు పంపాడని చెప్పుకుంటున్నారు. తాను 16 నెలలు జైల్లో ఉన్నాను కాబట్టి.. చంద్రబాబుని ఒక్కరోజైనా జైల్లో పెట్టాలన్న దురుద్దేశం తప్ప ఎక్కడా ఏ తప్పూ జరగలేదు. ప్రజల్లో తనపై పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుడానికే జగన్, టీడీపీ అధినేతపై తప్పుడు కేసులు పెట్టించాడు. తాను, తన ప్రభుత్వం ఎలాగూ ప్రజల్లో పరాభవం ఎదుర్కోబోతున్నామని తెలిసి, కనీసం తెలుగుదేశాన్ని అయినా నిర్వీర్యం చేయాలన్న కుట్ర తప్ప మరేమీ లేదు. జగన్ కంటే దుర్మార్గంగా నియంతృత్వంతో విర్రవీగిన ఇందిరా గాంధీ ఎలా ఓడిపోయిందో తెలుసుగా? జగన్ చేసిన తప్పుడు పనితో వచ్చే ఎన్నికల్లో వైసీపీ 2, 3 స్థానాలకు పరిమితం కానుందని పయ్యావుల స్పష్టం చేశారు.

### అవినీతి జరిగిందనడం కేవలం కుట్రలో భాగమే

4 ఏళ్లలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో ఇదిగో ఇంత సొమ్ము.. ఫలానా వారి నుంచి ఫలానా వ్యక్తికి చేరిందని జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం నిరూపించలేకపోయింది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని సదరు కార్పొరేషన్ గానీ, ప్రాజెక్ట్‌లో భాగస్వాములైన సంస్థలు గానీ చెప్పలేదు. 2021 చివర్లో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కు అన్నిరకాల పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం అందిందని వైసీపీ ప్రభుత్వంలోనే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ధృవీకరించింది. ఇదే ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్ అధికారి శ్రీకాంత్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఎండీగా అన్నిసంస్థలు అద్భుత పనితీరు కనబరిచాయని ప్రశంసించారు. మీ ప్రభుత్వమే అప్పుడలా చెప్పి.. ఇప్పుడు అవినీతి జరిగిందని చంద్రబాబుని అరెస్ట్ చేయడం ముమ్మాటికీ కక్షసాధింపేనని, కుట్రలో భాగమేనని పయ్యావుల అన్నారు.

### సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా చేర్చే దమ్ము ఈ ప్రభుత్వానికి ఉందా?

పేరు బాగుందని సీమెన్స్ సంస్థను పెట్టారనడం.. సజ్జల చెప్పిందాన్ని ప్రచారం చేయడం తప్ప మంత్రులు అవగాహనతో మాట్లాడటంలేదు. వైసీపీ ప్రభుత్వ ఒత్తిడితో దర్యాప్తు చేపట్టి ఇద్దరిని అరెస్ట్ చేసిన ఈడీనే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి ఏమీలేదని నిర్ధారించింది. వైసీపీ ప్రభుత్వంలోని విచారణ సంస్థలు బలవంతంగా జప్తుచేసిన సంస్థల ఖాతాల్ని కూడా హైకోర్ట్ విడిపించింది. రూపాయి పోనప్పుడు, రూపాయి రానప్పుడు ఎలా సీజ్ చేస్తారని హైకోర్ట్ మొట్టికాయలు వేసింది నిజం కాదా? ఈడీ కేసుల్లో బెయిల్ రావడం ఎక్కడా జరగలేదు. సాక్ష్యాధారాలు లేనందునే స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కేసులో హైకోర్టు అందరికీ బెయిల్ మంజూరు చేసింది. వోక్స్ వ్యాగన్ వ్యవహారంలో సొమ్ములు పోనాయ్ నానేటి సేత్తాను అన్న ఆయన కూడా ఈ కేసులో అవినీతి జరిగిందంటున్నాడు. సీమెన్స్ సంస్థకు, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌తో సంబంధంలేదని ఎవరు చెప్పారు? అవినీతి కేసులు ఎదుర్కొంటున్న జగన్ రెడ్డి తాను ఎలాంటి అవినీతి చేయలేదని రాసిస్తే, ఆయన నిర్దోషని న్యాయస్థానాలు క్లీన్ చిట్ ఇచ్చేస్తాయా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం, డిజైన్ టెక్, సీమెన్స్ సంస్థలు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలుకోసం త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్నాయనేది వాస్తవం. సీమెన్స్ సంస్థకు సంబంధం లేదనడం కేవలం వైసీపీ కట్టుకథే. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలుకోసం చేసుకున్న ఒప్పందంలో సీమెన్స్ సంస్థ ఉన్నప్పుడు, దాన్ని ఈ కేసులో ప్రభుత్వం ఎందుకు ప్రతివాదిగా చేర్చలేదో ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి. సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా చేర్చే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఎందుకు లేదు? ఆ పని చేస్తే నిజాలు మొత్తం బయటకు వస్తాయి. అందుకే ప్రభుత్వం ఆ ధైర్యం చేయడంలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని ఈడీ చెప్పలేదు, సీఐడీ నిర్ధారించలేదు. జీఎస్టీ నిధులు పక్కదారి పట్టాయని నిరూపితంకాలేదు. సీమెన్స్ సంస్థను ప్రతివాదిగా చేరిస్తే ఈ ప్రభుత్వం కచ్చితంగా ప్రజల్లో దోషిగా నిలబడుతుంది. అందుకే మొత్తం ప్రాజెక్ట్‌లో 90శాతం నిధులు పెట్టిన సంస్థను వదిలేసి, కేవలం 10శాతం నిధులు వెచ్చించిన ఆనాటి టీడీపీ ప్రభుత్వంపై పడ్డారని పయ్యావుల విమర్శించారు.

### జగన్ వాలంటీర్ ఉద్యోగాలిచ్చి యువత సామర్థ్యాన్ని నీరుగార్చాడు

యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచాలన్న ఏకైక లక్ష్యంతోనే చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చారు. నేడు ప్రపంచవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలు ఐటీ రంగంలో అద్భుతాలు సాధిస్తున్నారంటే దానికి కారణం చంద్రబాబు ఆలోచనలే. రాష్ట్రానికి 350 ఇంజనీరింగ్ కాలేజీలు చంద్రబాబు అందిస్తే, జగన్ రెడ్డి యువతను వాలంటీర్లను చేశాడు. సీమెన్స్ సంస్థ ఏపీలో చేపట్టిన కార్యక్రమం గ్లోబల్ ప్రోగ్రామ్. కాలానుగుణంగా మార్పు చెందే సాంకేతిక పరిజ్ఞానాన్ని యువత అందిపుచ్చు కోవాలన్న సదుద్దేశంతో చేపట్టిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను తప్పు పట్టడం వైసీపీ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. యువత పేదరికంలో మగ్గిపోవాలని వారిని వాలంటీర్లుగా మార్చి, నిత్యం వారు తమపై, తమ ప్రభుత్వంపై ఆధారపడి బతకాలని జగన్ రెడ్డి భావిస్తే, చంద్రబాబు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌తో తెలుగుయువత మేధస్సు, శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేశారు. అలాంటి ప్రాజెక్ట్‌పై ఇష్టానుసారం దుష్ప్రచారం చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. నిజంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగితే, రాష్ట్రంలోని శిక్షణా కేంద్రాలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు కొనసాగిస్తోందని పయ్యావుల ప్రశ్నించారు.

### హైకోర్టుకు ఏం చెప్పాలో తెలియక ప్రభుత్వ న్యాయవాదులు నీళ్లు నమిలారు

చంద్రబాబు అరెస్ట్ పై ఏసీబీ కోర్టుని కూడా ప్రభుత్వం తప్పుదారి పట్టించింది. హైకోర్ట్ లో జరిగిన వాదనలలో కూడా సమాధానం చెప్పలేక తప్పించుకుంది. అవినీతి జరిగిందని చెబుతున్న కేసుల్లో ఎలా వ్యవహరించాలో కేంద్రప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు సూచించింది. వాటి ప్రకారం ప్రతిపక్షనేత, ముఖ్యమంత్రులను అరెస్ట్ చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఈ విషయం చెప్పలేకే హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదులు నీళ్లనమిలారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో రూ.371 కోట్లు దారి మళ్లాయనేది కూడా పచ్చి అబద్ధం. సీమెన్స్ సంస్థ చేసుకున్న ఒప్పందం ప్రకారమే రాష్ట్రంలో వ్యవహారం నడిచింది. ఆ సంస్థను ప్రతివాదిగా చేర్చకుండా ప్రభుత్వం ఎన్ని కట్టకథలు అల్లినా అవేవీ నిలబడవు. కేవలం టంగుటూరు మిరియాలు తాటికాయంత అంటూ చేసే ప్రచారంలో భాగం తప్ప, చంద్రబాబు తప్పు చేశారు అనడానికి ఎక్కడా, ఎలాంటి అధారాలు లేవని పయ్యావుల స్పష్టం చేశారు.

### న్యాయవాదులకు పెట్టిన ఖర్చుల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా?

చట్టాన్ని అమలుచేయాల్సిన వాళ్లు వైసీపీ చుట్టాలైనప్పుడు... ఆ చట్టాల్ని ఎలాగైనా ఎవరిమీదైనా తాము అనుకున్నట్టు అమలు చేయవచ్చు. అసైన్డ్ భూములైనా ...ఇన్నర్ రింగ్ రోడ్ వ్యవహారమైనా, ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అయినా ప్రభుత్వం ఇదే విధానం అనుసరిస్తుంది. చంద్రబాబుతో వదిలిపెట్టరు.. ఇంకా చాలామందిని అరెస్ట్ చేయడం అంతిమంగా టీడీపీని డిస్టర్బ్ చేయడమే వీళ్ల లక్ష్యం. ఇలాంటివి ఎన్నిచేసినా న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటాం. వీళ్లు ఎన్నిచేసినా ధైర్యంగా ప్రజాపోరాటంతోనే ఎదుర్కొంటాం.

అసెంబ్లీ సమావేశాలు పెట్టేది పెద్దపెద్ద స్క్రీన్లపై తాము అనుకున్నది దుష్ప్రచారం చేయడానికే. వారు చెప్పేది ప్రచారం చేసుకుంటారు...మేం ఏదైనాచెబితే అసలు బయటకే రానివ్వరు. పీఏసీ కమిటీని నియమించలేదు. సీమెన్స్ గ్లోబల్ సంస్థ, సీమెన్స్ ఇండియాతో తమకు సంబంధం లేదని చెప్పిందని వీళ్లు అంటున్నారు. సీమెన్స్ ఇండియా.. సీమెన్స్ గ్లోబల్ .. రెండూ ఒకటే. జగన్మోహన్ రెడ్డితో తనకేం సంబంధం లేదని విజయసాయిరెడ్డి చెబితే నమ్మేస్తారా? ఇద్దరూ ఏ1, ఏ2లుగా ఉన్న కేసుల్ని కొట్టేస్తారా? వైసీపీ ప్రభుత్వం చెప్పేది నిజమే అయితే సీమెన్స్ సంస్థను తక్షణమే ఈ కేసులో ప్రతివాదిగా చేర్చాలి. 90శాతం నిధులు ఎవరైనా ఇస్తారా అని ప్రభుత్వ న్యాయవాది సుధాకర్ రెడ్డి వితండవాదన చేస్తున్నారు. ఆయన మేధావితనాన్ని ఉపయోగిస్తూ, వేరే ఎవరైనా ఏదైనా ఆర్గనైజేషన్ పెట్టాలనుకున్నప్పుడు, మొత్తం పెట్టుబడి తానే పెడతాను అన్నప్పుడు ఆయన వారితో కలిసి పనిచేయడా? 90శాతం నిధులు సీమెన్స్ సంస్థ ఏపీ లోనే పెట్టిందా? దాదాపు 6రాష్ట్రాల్లో పెట్టింది. అక్కడెలా పెట్టారంటే ఏం సమాధానం చెబుతాం. వైసీపీ నాయకులు ఎవరూ ప్రజా క్షేత్రంలో నేరుగా మాతో పోరాడలేరు. ఎంతసేపు వ్యవస్థల్ని అడ్డం పెట్టుకొని బతకండం తప్ప. ప్రజాధనాన్ని ఉపయోగించి, దేశంలోని అత్యంత ఖరీదైన న్యాయవాదుల్ని ఈ ప్రభుత్వం వినియోగించు కుంటోంది. గంటకు 50లక్షలు, కోటి, రూ.2కోట్లు చెల్లిస్తున్నారు. గత నాలుగున్నరేళ్లలో ఈ ప్రభుత్వం ఉపయోగించుకున్న న్యాయవాదులకు ఎంత ఖర్చుపెట్టిందనే వివరాలపై వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయగలదా? కింద పోలీస్ వ్యవస్థను ఒకరకంగా ఉపయోగించుకుంటూ, సీఐడీ, సీబీసీఐడీలను మరోరకంగా ఉపయోగిస్తూ, న్యాయవ్యవస్థను మరోలా దుర్వినియోగం చేస్తున్నారని కేశవ్ తేల్చిచెప్పారు.

# చంద్రబాబుకు జైల్లో ఏదైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యత: ధారు నాయక్



అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడికి లేని అవినీతిని అంటగట్టి పైశాచిక ఆనందం పొందుతున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాష్ట్ర ఎం. ధారు నాయక్ అన్నారు. చంద్రబాబుకు జైల్లో ఏదైనా జరిగితే జగన్‌రెడ్డిదే బాధ్యల అన్నారు. అభివృద్ధి ప్రదాత, నిరంతర కృషీవలుడు చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టిన జగన్ రెడ్డి తన గొయ్యి తనే తవ్వుకున్నాడని బుధవారం ఒక ప్రకటనలో ధారునాయక్ విమర్శించారు. జైల్లో చంద్రబాబు నాయుడి భద్రతపై భువనేశ్వరమ్మ సైతం అనుమానం వ్యక్తం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారికి కూడా ఇదే అనుమానం ఉంది. గతంలో ఎర్రగొండపాలెంలో చంద్రబాబు నాయుడిపై వైకాపా గూండాలు దాడికి పాల్పడ్డారు. ఇందులో తాడేపల్లి ప్యాలెస్ కుట్ర చాలా స్పష్టంగా బహిర్గమైంది. అంతకు ముందు మంత్రి జోగి రమేష్‌తో దాడి చేయించారు. ఛలో ఆత్మకూరు సమయంలో ఆయనను ఇంట్లోనే నిర్బంధించారు. తిరుపతి ఉపఎన్నికల సమయంలో, రాజధాని అమరావతి, నందిగామ పర్యటనల్లో రాళ్ల దాడి చేయించారు. కుప్పంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో, విజయనగరం రామతీర్థం పర్యటన సమయంలో ఆయనపై హత్యాయత్నాలు చేశారు. ఇలా చంద్రబాబునాయుడిపై నాలుగేళ్లలో 15 సార్లకు పైగా దాడులు జరిగాయి. జైల్లో చంద్రబాబు నాయుడికి సరైన వసతులు, భద్రత కల్పించడం లేదు. నిరంతరం తెలుగు ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించే చంద్రబాబు నాయుడికి జైల్లో జరగరానిది ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత జగన్‌రెడ్డే వహించాలని ధారు నాయక్ స్పష్టం చేశారు.

# జగన్ రెడ్డి బూట్లకింద నలుగుతున్న సీఐడీ: సోమిరెడ్డి

## రాజకీయ కుట్రతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపాటు

- అఖిలపక్షంతో వస్తే మొత్తం 40 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల్లో చేసిన ఖర్చు చూపిస్తాం
- రూ. 371 కోట్లలో చంద్రబాబు నాయుడు ఒక్కరూపాయి అవినీతి చేశారని నిరూపించగలరా?
- అప్పటి అధికారులను ఎందుకు ప్రశ్నించడం లేదు?

రాజమహేంద్రవరం: రాష్ట్రంలో సీఐడీ విభాగం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బూట్ల కింద నలిగిపోతోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన నాలుగున్నరేళ్ల కాలంలో చంద్రబాబుపై ఒక్క నేరాన్ని కూడా నిరూపించలేక కడుపు మంటతో రగిలిపోయాడు.. చివరకు ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబును ఇరికించి రాజకీయ కుట్రతో అక్రమంగా అరెస్టు చేశారు.. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఒక్క ఆధారం కూడా లేక చివరకు కుట్రపన్ని తప్పుడు కేసు పెట్టారని మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో బుధవారం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయని మాజీ ముఖ్యమంత్రిపై కేసు పెడతారా అని నిలదీశారు. రాష్ట్రంలోని 40 స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల్లో (6 ఇంజనీరింగ్ కాలేజీలు, 34 పాలిటెక్నిక్ కాలేజీలు) చేసిన ఖర్చు చూపేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అఖిలపక్షంతో కలిసి వైసీపీ నేతలు వస్తే, మొత్తం 40 కేంద్రాలు చూపిస్తామని తెలిపారు. 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చిన వివరాలతో పాటు ఉద్యోగాలు పొందిన 74 వేల మంది వివరాలు ఇస్తామన్నారు. నిజమో కాదో తేల్చుకుందాం రండి అంటూ సవాల్ విసిరారు. 40 కేంద్రాల ఏర్పాటు ఖర్చు నిజమైతే చంద్రబాబుకు నడిరోడ్డు మీద క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.371 కోట్ల చంద్రబాబు తినేస్తే... కేంద్రాల ఏర్పాటు ఖర్చు ఇప్పుడు విమర్శిస్తున్న మంత్రుల తాతల సొత్తు తెచ్చి పెట్టారా అని సోమిరెడ్డి ప్రశ్నించారు.

### ఒక్క రూపాయి అవినీతి లేకున్నా చంద్రబాబుపై తప్పుడు కేసు

దేశంలో సీమెన్స్ కంపెనీ గుజరాత్ లో నరేంద్ర మోదీ హయాంలో మొదటగా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు అమలుచేశారు. దాన్నిచూశాక ఏపీలోని విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇప్పించాలనే ఉద్దేశంతో చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డిజైన్ టెక్, సీమెన్స్ కంపెనీ మూడూ కలిసి ట్రై పార్టీ అగ్రిమెంట్ చేసుకున్నాయి. డిజైన్ టెక్ ఎండీ వికాస్ కన్వేల్కర్ ను సీఐడీ పోలీసులు అరెస్టు చేసి ఈ కేసులో అక్రమంగా జైలుకు పంపారు. గొంతువ్యాధితో బాధపడుతున్నా ఆయన నిన్న ఒక వీడియో విడుదలచేశారు. 40 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు అవసరమైన కంప్యూటర్ల, ఎక్విప్‌మెంట్‌ను సరఫరా చేశామని చెబుతూ... వెండార్లు సరఫరా చేసిన మెటీరియల్స్ కు చేసిన చెల్లింపుల వివరాలను వికాస్ కన్వేల్కర్ విడుదల చేశారు. మొత్తం రూ.371.25కోట్లలో ఖర్చులు పోగా తమకు రూ.17.85కోట్లు అంటే 4.8శాతం మాత్రమే లాభం వచ్చిందని కన్వేల్కర్ స్పష్టంగా వివరించారు. అయినప్పటికీ విజయసాయి రెడ్డి డైరెక్షన్‌లో సీఐడీ పోలీసులు తనను అరెస్టు చేసి, చంద్రబాబు పేరు చెప్పాలంటూ చిత్రహింసలు పెట్టారని చెబుతూ... తమ అకౌంట్లను కూడా చెక్ చేసుకోవాలని స్టేట్మెంట్ విడుదల చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2.13లక్షల మందికి శిక్షణ, 75వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 350 ట్రక్కుల్లో కంప్యూటర్లు తరలించామని చెప్పారు. శిక్షణపొందిన విద్యార్థులు, ఎక్విప్ మెంట్ తరలించిన వాహనాల నెంబర్ల వివరాలతో సహా ఆధారాలన్నీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నామని కన్వేల్కర్ ప్రకటించారు. ఒప్పందం మేరకు రూ.371కోట్లతో మెటీరియల్ సప్లయ్ చేసినట్లు ఆధారాలున్నాయి. డిజైన్ టెక్ ఎండీ వికాస్ కన్వేల్కర్ అరెస్టుకు సీఐడీ ఏడీజీ ఎన్ సంజయ్ కారణాలు చెప్పాలి. సీఐడీ పెట్టిన ఇబ్బందులకు కన్వేల్కర్ ఆరోగ్యం చెడిపోయింది.



గొంతులో పక్షవాతం వచ్చింది. చివరకు హైకోర్టు చీవాట్లు పెట్టడంతో ఆయనను విడుదల చేశారు. చంద్రబాబుకు ఒక్క రూపాయి కూడా ముట్టలేదని ఆధారాలు ఉన్నా ఏపీ ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టింది. రూ.371కోట్లలో ఒక్క రూపాయి ఏదైనా కంపెనీ నుండి చంద్రబాబుకు ముట్టిందని రుజువు చేస్తే మేం దేనికైనా సిద్ధం. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా జగన్మోహన్ రెడ్డి దోచుకున్న నిధులు భారతీ సిమెంట్, సాక్షి కంపెనీల్లోకి పెట్టుబడులుగా వచ్చాయి. క్విడ్ ప్రో కో ను ఈ దేశానికి పరిచయం చేసింది జగన్మోహన్ రెడ్డి. 2019 నవంబర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఏపీ నెం.1 స్థానం అని సిగ్గులేకుండా వైసీపీ ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో మీరు ఏం చేశారని మొదటి స్థానం వస్తుందని సోమిరెడ్డి దుయ్యబట్టారు.

### అధికారులను ఎందుకు ప్రశ్నించడం లేదు?

కేంద్ర ఏజెన్సీ వెరిఫికేషన్‌కు వచ్చి, మొత్తం పరిశీలించి సర్టిఫై చేసిన తర్వాతనే చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్‌కు ఆమోదం తెలిపారు. గుజరాత్, మధ్యప్రదేశ్ కంటే తక్కువ రేటుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు పెట్టడమే చంద్రబాబు చేసిన పాపమా? అప్పటి స్కిల్ డెవలప్ మెంట్ ఎండీ ఎన్ ప్రేమ్ చంద్రారెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ అజయ్ కల్లాం ఈ నిధులను విడుదలచేస్తే వాళ్లను ఎందుకు ప్రశ్నించడం లేదు? నోట్ ఫైల్ తయారు చేసిన ఐవైఆర్ కృష్ణారావును ఎందుకు విచారించ లేదు. సీఐడీ జగన్మోహన్ రెడ్డి బూట్ల కింద నలిగిపోతోంది.. నిష్పక్షపాతంగా కేసులు విచారణ చేయడం లేదు. ఇలాంటి వాళ్లకు పోలీసు డ్రస్ వేసుకోవడానికి సిగ్గు లేదా? అఖిలపక్షంతో కలిసి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ల పరిశీలనకు మేం సిద్ధం, 40సెంటర్లు మేం పెట్టామని తేలితే ఇప్పుడు విమర్శిస్తున్న వాళ్లంతా ప్రజల ముందు చెంపలు వేసుకోవాలి. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో ఇసుక, మట్టి, శ్మశానాలతో సహా దోచుకున్నారు. వీటిని మేం విమర్శించాలంటే 5ఏళ్లు కూడా చాలవని సోమిరెడ్డి విమర్శించారు.

### దమ్ముంటే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు లేవని నిరూపించాలి

వైసీపీ పాపాలు పండే రోజులు ముందున్నాయి.. ప్రతి ఒక్కరూ ఫలితం అనుభవిస్తారు. ముఖ్యమంత్రి నుండి మంత్రులు..వైసీపీ నేతలంతా ఫలితం అనుభవించాలి. వైసీపీ నేతలు, అధికారులకు దమ్ముంటే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు లేవని నిరూపించాలి. అరెస్టు చేసిన తర్వాత ఎఫ్ఐఆర్ లో 37వ నిందితుడిగా చేసి, న్యాయ స్థానాలను తప్పుదోవ పట్టించడం సిగ్గుమాలిన చర్య అని సోమిరెడ్డి మండిపడ్డారు.

# కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు అక్రమ అరెస్ట్

- బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీని అడ్డుకునేందుకే జగన్ రెడ్డి కుట్రలు
- పిచ్చి ఆలోచనలతో ముందుకెళ్తున్న జగన్ నిర్ణయాలతో అంతిమంగా దెబ్బతినేది రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్తే
- స్కిల్ స్కామ్ నిజమైతే 2,13,000 మంది యువత శిక్షణ ఎలా పొందారు.. 70 వేలమందికి ఉపాధి ఎలా లభించింది?
- టీడీపీ హెచ్‌ఆర్‌డీ విభాగం ఛైర్మన్ బీ రామాంజనేయులు విమర్శ

అమరావతి చైతన్యరథం: చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించడంపై యావత్ రాష్ట్రం దిగ్భ్రాంతి చెందుతోందని, యువత మొత్తం జగన్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉందని టీడీపీ హెచ్ఆర్డీ విభాగం ఛైర్మన్ బీ.రామాంజనేయులు అన్నారు. యువత మేలుకోసం తీసుకొచ్చిన గొప్ప స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం కక్షసాధింపులకు వినియోగించుకోవడం దురదృష్టకర మన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలకు ఉపయోగపడే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసమే టీడీపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తీసుకొచ్చిందన్నారు. 2013 నుంచి గుజరాత్‌లో అమల్లో ఉన్న ప్రాజెక్ట్ పరిశీలించడానికి ప్రత్యేకంగా రాష్ట్రం నుంచి అధికారుల్ని పంపిన చంద్రబాబు, 2015లో దాన్ని ఏపీలో ప్రారంభించారు. ప్రాజెక్ట్ కోసం సీమెన్స్ సంస్థ, డిజైన్ టెక్ సంస్థలతో నాటి టీడీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పేద, బడుగు, బలహీన వర్గాల యువతనుంచి రూపాయి తీసుకోకుండా, వారికి మంచి శిక్షణ అందించాలన్న సదుద్దేశంతో ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ద్వారా 2019 మేనాటికి రాష్ట్రంలో 5,13,000 ఉద్యోగాలు కల్పించామని, 39వేల పరిశ్రమల్లో రాష్ట్రయువతకు ఉపాధి లభించిందని నాటి పరిశ్రమల శాఖా మంత్రి మేక పాటి గౌతమ్ రెడ్డే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. నాడు ఆయన చెప్పిన దాన్ని బట్టి, చంద్రబాబు అనుకున్నట్టే యువతకు ఉద్యోగాలు లభించాయి కదా! అలా యువత భవిత కోసం సదుద్దేశంతో ఏర్పాటుచేసిన ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని, తమ చెప్పుచేతల్లోని సీఐడీ సంస్థను ఉపయోగించి చంద్రబాబుని కుట్రతో అరెస్ట్ చేయించారు. చంద్రబాబుని అరెస్ట్ చేశాకే ఎఫ్ఐఆర్ లో ఆయన పేరు 37 నిందితుడిగా చేర్చారు. మరలా వెంటనే మొదటి ముద్దాయిగా మార్చారు. 20నెలలుగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పై విచారిస్తున్న దర్యాప్తు సంస్థ సీఐడీ అంతకుముందు ఆయన పేరు ఎఫ్ఐఆర్ లో చేర్చనేలేదని రామాంజనేయులు తెలిపారు.

### రాష్ట్ర యువతకు జరిగే నష్టం గురించి ఈ ప్రభుత్వం ఆలోచించలేదు

దేశం గర్వించే నాయకుడైన చంద్రబాబుని ఇబ్బంది పెట్టాలన్న లక్ష్యం తప్ప, రాష్ట్ర యువతకు జరిగే నష్టం, రాష్ట్ర పరువుప్రతిష్టల గురించి ఈ ప్రభుత్వం ఆలోచించలేదు. చంద్రబాబు ఇమేజ్ దెబ్బతీస్తే రాష్ట్రానికి పెట్టుబడులు ఎలా వస్తాయి. యువతకు ఉపాధి, ఉద్యోగాలు ఎలా లభిస్తాయనే ఆలోచన ఈ ప్రభుత్వం చేయలేదు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పరిధిలోని శిక్షణా కేంద్రాలు తనిఖీచేయకుండా, వాటిలో అన్నిరకాల పరికరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉందో లేదో పరిశీలించకుండా అవినీతి జరిగిందని సీఐడీ ఎలా చెబుతుంది? ఏం ఆధారాలు న్నాయని చంద్రబాబుని ఈ కేసులో ముద్దాయిగా చేర్చారు? సీఐడీ అధికారులు పద్ధతి ప్రకారం వ్యవహరించ లేదు. ప్రాజెక్ట్ కు సంబంధించిన ఫైళ్లే లేకుండా సీఐడీ ఏకపక్షంగా చంద్రబాబుపై తప్పుడు కేసు పెట్టడం ముమ్మాటికీ ప్రభుత్వ, పాలకుల కక్షసాధింపేనని స్పష్టమవుతోందని రామాంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీని అడ్డుకునేందుకే..

బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారెంటీ అనే చంద్రబాబు కార్యక్రమం ప్రజల్లోకి వెళితే కచ్చితంగా తమప్రభుత్వం నామరూపాల్లేకుండా పోతుందన్న భయంతోనే, జగన్ రెడ్డి ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన వ్యవహారంలో ఎక్కడా చంద్రబాబు సంతకం లేదు. ఏ ఫైల్ పై ఆయన సంతకం పెట్టలేదు. మొత్తం ప్రాజెక్ట్ అమలు.. పరిశీలన అంతా అధికారులే చేశారు. సీమెన్స్ సంస్థ సాఫ్ట్ వేర్ అందిస్తే, డిజైన్ టెక్ క్షేత్ర స్థాయిలో దాన్ని సమర్థవంతంగా అమలుచేసింది. డిజైన్ టెక్ సంస్థ ఎండీ వికాస్ కన్విల్కరే స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లోఎలాంటి అవినీతి జరగలేదని స్పష్టంగా చెబుతున్నారు. మా దగ్గర పొరపాట్లు జరగలేదని జీఎస్టీ వాళ్లు పొరపాటు చేశారని చెబుతున్నారు కాబట్టి.. ఆ అంశాన్ని తాము కోర్టులో తేల్చుకుంటామని డిజైన్ టెక్ ఎండీ చెబుతుంటే, సదరు వ్యవహారాన్ని చంద్రబాబుకి అంటగట్టడం ఎంతవరకు



సమం జసం? ప్రభుత్వంలో వివిధ వ్యవహారాలకు సంబంధించి వేలకోట్ల రూపాయాల ట్రాన్సాక్షన్స్ జరుగుతుంటాయి. అవన్నీ ముఖ్యమంత్రులే స్వయంగా చేస్తారనుకోవడం తప్పు. ఒక ఒప్పందం ద్వారా అమల్లోకి వచ్చిన ప్రాజెక్ట్ కు అధికారులు డబ్బులిస్తే, దానికి చంద్రబాబు ఎలా బాధ్యుడవుతారు? డబ్బు నిజంగా దుర్వినియోగమైతే ప్రాజెక్ట్ కింద 2,13,000 మంది యువత శిక్షణ ఎలా పొందారు... 70 వేలమందీ యువత ఉపాధి ఎలా పొందారు. జగన్ రెడ్డి ప్రస్తుతం చేసిన పని భవిష్యత్ లో రాష్ట్రయువతకు పెద్ద గొడ్డలిపెట్టుగా మారనుంది. డిజైన్ టెక్ సంస్థ ఎండీ వికాస్ కన్విల్కర్ వ్యాఖ్యల్ని ప్రామాణికంగా తీసుకోవడమో, ఆడిట్ సంస్థల నివేదికల్ని పరిగణనలోకి తీసుకోవడం కాకుండా కేవలం చంద్రబాబు ఇమేజ్ డ్యామేజ్ చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్ ప్రభుత్వ అహంకారపూరిత విధానం భవిష్యత్ యువత జీవితాలను దారుణంగా దెబ్బతీస్తుంది అని చెప్పక తప్పదు. రాజకీయ కక్షకోసం అనవసర రాద్ధాంతాలను తెరపైకి తేవడం వల్ల అంతిమంగా నష్టపోయేది రాష్ట్రమేనని ప్రభుత్వం గ్రహించాలని రామాంజనేయులు స్పష్టంచేశారు.

# నేడు రాజమండ్రి జైల్లో చంద్రబాబును కలవనున్న పవన్, బాలకృష్ణ, లోకేష్

- అరెస్టైన సమయంలోనే చంద్రబాబును కలిసేందుకు పవన్ యత్నం
- అడ్డుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు
- తాజాగా కేంద్రకారాగారంలో ములాఖత్‌కు అనుమతి

రాజమహేంద్రవరం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని గురువారం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలవనున్నారు. ఈ మేరకు రాజమండ్రీ జైలు అధికారులకు ములాఖత్ కోసం పర్మిషన్ తీసుకున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి చంద్రబాబు ఆరోగ్యం, భద్రత గురించి అడిగి తెలుసుకోనున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు రాజమండ్రికి పవన్ కళ్యాణ్, బాలకృష్ణ రానున్నారు. ఈ మేరకు టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేశారు. జైలు పరిసరాల్లో ఇప్పటికే 144 సెక్షన్ కొనసాగుతోంది. పవన్, బాలకృష్ణ రాక నేపథ్యంలో మరింత భద్రతను ఏర్పాటు చేయనున్నారు. మూడు రోజులుగా జైల్లో ఉంటున్న చంద్రబాబును మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు నారా లోకేశ్, భువనేశ్వరి, బ్రాహ్మణి కలిశారు.

చంద్రబాబు అరెస్టైన సమయంలోనే ఆయనను కలిసేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నించారు. కానీ ఏపీ పోలీసులు అందుకు అనుమతించలేదు. ఓసారి బేగంపేట విమానాశ్రయంలో ప్రత్యేక విమానానికి అనుమతి నిరాకరించారు. మరోసారి రోడ్డు మార్గంలో వెళ్తున్నప్పుడు జనసేనానిని అడ్డుకున్నారు. ఇప్పుడు కేంద్రకారాగారంలో ములాఖత్‌కు అనుమతి లభించింది.

**పవన్ ములాఖత్‌పై రఘురామ స్పందన**

చంద్రబాబుతో పవన్ ములాఖత్ కానుండటంపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు స్పందించారు. రాజమండ్రి కేంద్ర కారాగారంలో చంద్రబాబును పవన్ కల్యాణ్ కలుస్తుండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ రాజకీయాల్లో ఇది కీలక మలుపు అని రఘురామ అభివర్ణించారు. ఆపదలో అండగా నిలిచేవాడే స్నేహితుడు అని ఉద్ఘాటించారు.

# మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం

## హైదరాబాద్‌లో కదం తొక్కిన ఐటీ ఉద్యోగులు - విప్రో సర్కిల్ నుంచి వేలాది మందితో ప్రదర్శన

హైదరాబాద్ చైతన్యరథం: తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు కదం తొక్కారు. గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ చంద్రబాబు నినాదాలతో మారుమోగింది. విప్రో సర్కిల్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు భారీ



ర్యాలీ నిర్వహించిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి ప్రదాతకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినదించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు వల్లే తామంతా ఉన్నత జీవితాన్ని గడుపుతున్నామని, ఆయన మాత్రం జైల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిజన్ బ్యాచ్.. విజన్ బ్యాచ్ ను టార్గెట్ చేసిందని మండిపడ్డారు. చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి, ఐయాం విత్ సీబీఎన్ వంటి ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఐయామ్ విత్ సీబీఎన్ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన ఐటీ ఉద్యోగులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. దీంతో విప్రోకూడలిలో ఉద్రిక్తత నెలకొంది.



**వచ్చే ఎన్నికల్లో తడాఖా చూపిస్తాం...**

చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి. కక్ష సాధించేందుకే బాబును జైల్లో పెట్టారు. ఆయన వల్లే మాకు ఉపాధి అవకాశాలు లభించాయి. మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం. సైకో పోవాలి.. సైకిల్ రావాలి. కక్ష సాధింపు రాజకీయాలు అభివృద్ధికి విఘాతం. వచ్చే ఎన్నికల్లో మా తడాఖా చూపిస్తాం" అని ఐటీ ఉద్యోగులు హెచ్చరించారు.

**కేపీహెచ్‌బీ కాలనీలో..**

మరోపక్క కేపీహెచ్‌బీ కాలనీలో కూడా ఐటీ ఉద్యోగుల అధ్వర్యంలో స్థానికులు ఆందోళనకు దిగారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి, వియ్ వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ వన్ వద్ద జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జై బాబు..జైజై బాబు నినాదాలతో హోరెత్తించారు.

మాలో నిజాయితీ ఉంది... మీ దగ్గర ఆధారాలు లేవు

# సీమెన్స్ సంస్థ నుంచి కేసు పెట్టించగలరా? మాజీ మంత్రి బండారు సూటీ ప్రశ్న



విశాఖపట్నం (చైతన్యరథం): ఆధారాలు లేకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారు అని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధ్యక్షుడిని లోపలవేసి అదనపు అడ్వకేట్ జనరల్ బుకాయిస్తారా అని నిలదీశారు. డాక్యుమెంట్లు ఏమన్నా ఉన్నాయా మీదగ్గర? అవినీతి జరిగి ఉంటే అధికారులను అరెస్ట్ చేయకుండా వదిలేస్తారా? ఒక న్యాయస్థానం తీర్పు వస్తే సంబరపడ్డం కాదు. ప్రభుత్వాధికారి అయి ఉండి అదనపు అడ్వకేట్ జనరల్ టీవి డిబేట్ లోకి ఎలా వస్తారు? అని బండారు ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు, విప్రో సిబ్బంది ముందుకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలిచారని, పార్టీలకు అతీతంగా చంద్రబాబు అరెస్టను ఖండిస్తున్నారని అన్నారు. మాలో నిజాయితీ ఉంది. మీ దగ్గర ఆధారాలు లేవు. సీమెన్స్ సంస్థ నుంచి కేసు పెట్టించగలరా. విజయసాయి రెడ్డి నీతికబుర్లు ఆడుతున్నారు. విశాఖలో నీవు దోచుకున్న భూములు, కుంభకోణాలు ఎవరికి తెలియవు అని బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంచితనం ఉన్నవాళ్లు జైలు పాలయ్యారు : మాజీ ఎంపీ మాగంటి బాబు



పశ్చిమగోదావరి (చైతన్యరథం): చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నాయకులు చాలా బాగా స్పందిస్తున్నారు. పరదాల చాటున జగన్మోహన్ రెడ్డి పరిపాలన పోలీసుల వలయంలో జరుగుతుందని మాజీ మాగంటి బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైకలూరు టీడీపీ ఆధ్వర్యంలో అధినేత నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా మేము సైతం అంటూ పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్ష చేస్తున్న టీడీపీ నాయకులకు మాగంటి బాబు సంఘీభావం తెలిపారు.. మర్డర్లు చేసిన వాళ్ళు బయట తిరుగుతున్నారు. మంచితనం ఉన్నవాళ్లు జైలు పాలయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ బెయిల్ మీద తిరుగు తున్నాడు. స్పెషల్‌గా సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లు ఇచ్చారా. ఏ సెంట్రల్ జైలు అయితే చంద్రబాబు కట్టించారో అ జైల్లోనే చంద్రబాబు పెట్టారు. జగన్ లండన్ వెళుతూ చంద్ర బాబు నాయుడుని జైల్లో పెట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. వైఎస్సార్ పార్టీపై యుద్ధం చేయడానికి టీడీపీ పార్టీ సిద్ధంగా ఉందని మాగంటి బాబు స్పష్టం చేశారు.

# చంద్రబాబుపై కక్షతోనే అక్రమ అరెస్ట్: నారా రోహిత్



అమరావతి చైతన్యరథం: తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన చంద్రబాబునాయుడి అరెస్ట్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని సినీ నటుడు నారా రోహిత్ విమర్శించారు. ఈ చర్య కూర్చున్న కొమ్మను నరుక్కోవడమేనని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన వ్యక్తిపై అవినీతి నిందలు మోపడం బాధను కలిగించింది. అవినీతి మా రక్తంలో లేదు. దొంగకు పాలనా పగ్గాలు ఇస్తే ఎంతటి విధ్వంసకాండ జరుగుతుందో ఏపీలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. రాజకీయంగా చంద్రబాబుని ఎదుర్కోలేక ఇలా దొంగదారిలో కుట్రలు చేయడం పిరికిపంద చర్య.

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విషసంస్కృతిని అమలు చేస్తున్నారు. కక్షలు, కార్పణ్యాలను ప్రభుత్వ విధానంగా మార్చారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ, పాలకుల అవినీతిని క్షేత్రస్థాయికి తీసుకెళు తున్నారని చంద్రబాబుపై కక్ష కట్టారు. తమ అరాచక పాలన నుంచి ప్రజా దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని చరిత్ర చెబుతోంది. జగన్ రెడ్డికి ప్రజా క్షేత్రంలో ఘోర పరాభవం తప్పదు. నింద నిజం కాదు. నిజాన్ని దాచలేరు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. రాష్ట్రాన్ని గాడిన పెడతారు. నవ్యాంధ్రకు సరికొత్త సొబగులు అద్దుతారు. ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా గళం విప్పాలి. సత్యమేవ జయతే...అని రోహిత్ ముగించారు.

# నేడు రాజమండ్రి జైల్లో చంద్రబాబును కలవనున్న పవన్, బాలకృష్ణ, లోకేష్

- అరెస్టైన సమయంలోనే చంద్రబాబును కలిసేందుకు పవన్ యత్నం
- అడ్డుకున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు
- తాజాగా కేంద్రకారాగారంలో ములాఖత్‌కు అనుమతి

రాజమహేంద్రవరం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని గురువారం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలవనున్నారు. ఈ మేరకు రాజమండ్రి జైలు అధికారులకు ములాఖత్ కోసం పర్మిషన్ తీసుకున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి చంద్రబాబు ఆరోగ్యం, భద్రత గురించి అడిగి తెలుసుకోనున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు రాజమండ్రికి పవన్ కళ్యాణ్, బాలకృష్ణ రానున్నారు. ఈ మేరకు టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేశారు. జైలు పరిసరాల్లో ఇప్పటికే 144 సెక్షన్ కొనసాగుతోంది. పవన్, బాలకృష్ణ రాక నేపథ్యంలో మరింత భద్రతను ఏర్పాటు చేయనున్నారు. మూడు రోజులుగా జైల్లో ఉంటున్న చంద్రబాబును మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు నారా లోకేశ్, భువనేశ్వరి, బ్రాహ్మణి కలిశారు.

చంద్రబాబు అరెస్టైన సమయంలోనే ఆయనను కలిసేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నించారు. కానీ ఏపీ పోలీసులు అందుకు అనుమతించలేదు. ఓసారి బేగంపేట విమానాశ్రయంలో ప్రత్యేక విమానానికి అనుమతి నిరాకరించారు. మరోసారి రోడ్డు మార్గంలో వెళ్తున్నప్పుడు జనసేనానిని అడ్డుకున్నారు. ఇప్పుడు కేంద్రకారాగారంలో ములాఖత్‌కు అనుమతి లభించింది.

### పవన్ ములాఖత్‌పై రఘురామ స్పందన

చంద్రబాబుతో పవన్ ములాఖత్ కానుండటంపై వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు స్పందించారు. రాజమండ్రి కేంద్ర కారాగారంలో చంద్రబాబును పవన్ కల్యాణ్ కలుస్తుండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ రాజకీయాల్లో ఇది కీలక మలుపు అని రఘురామ అభివర్ణించారు. ఆపదలో అండగా నిలిచేవాడే స్నేహితుడు అని ఉద్ఘాటించారు.

# మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం

## హైదరాబాద్‌లో కదం తొక్కిన ఐటీ ఉద్యోగులు - విప్రో సర్కిల్ నుంచి వేలాది మందితో ప్రదర్శన

హైదరాబాద్ చైతన్యరథం: తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు కదం తొక్కారు. గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ చంద్రబాబు నినాదాలతో మారుమోగింది. విప్రో సర్కిల్ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు వరకు భారీ








ర్యాలీ నిర్వహించిన ఐటీ ఉద్యోగులు చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి ప్రదాతకు సంఘీభావాన్ని ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి, సైకిల్ రావాలి అంటూ నినదించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు బెయిల్ కూడా రాకుండా చేస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు వల్లే తామంతా ఉన్నత జీవితాన్ని గడుపుతున్నామని, ఆయన మాత్రం జైల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిజన్ బ్యాచ్.. విజన్ బ్యాచ్ ను టార్గెట్ చేసిందని మండిపడ్డారు. చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి, ఐయాం విత్ సీబీఎన్ వంటి ప్లకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయామ్ విత్ సీబీఎన్ కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకు దిగిన ఐటీ ఉద్యోగులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. దీంతో విప్రోకూడలిలో ఉద్రిక్తత నెలకొంది.

### వచ్చే ఎన్నికల్లో తడాఖా చూపిస్తాం...

చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబును అక్రమ కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి. కక్ష సాధించేందుకే బాబును జైల్లో పెట్టారు. ఆయన వల్లే మాకు ఉపాధి అవకాశాలు లభించాయి. మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం. సైకో పోవాలి.. సైకిల్ రావాలి. కక్ష సాధింపు రాజకీయాలు అభివృద్ధికి విఘాతం. వచ్చే ఎన్నికల్లో మా తడాఖా చూపిస్తాం" అని ఐటీ ఉద్యోగులు హెచ్చరించారు.

### కేపీహెచ్‌బీ కాలనీలో..

మరోపక్క కేపీహెచ్‌బీ కాలనీలో కూడా ఐటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో స్థానికులు ఆందోళనకు దిగారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సైకో పోవాలి.. సైకిల్ రావాలి, వియ్ వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ వన్ వద్ద జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో వేలాది మంది పాల్గొని జై బాబు..జైజై బాబు నినాదాలతో హోరెత్తించారు.

మాలో నిజాయితీ ఉంది... మీ దగ్గర ఆధారాలు లేవు

# సీమెన్స్ సంస్థ నుంచి కేసు పెట్టించగలరా? మాజీ మంత్రి బండారు సూటి ప్రశ్న



విశాఖపట్నం (చైతన్యరథం): ఆధారాలు లేకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారు అని మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నేత బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధ్యక్షుడిని లోపలవేసి అదనపు అడ్వకేట్ జనరల్ బుకాయిస్తారా అని నిలదీశారు. డాక్యుమెంట్లు ఏమన్నా ఉన్నాయా మీదగ్గర? అవినీతి జరిగి ఉంటే అధికారులను అరెస్ట్ చేయకుండా వదిలేస్తారా? ఒక న్యాయస్థానం తీర్పు వస్తే సంబరపడ్డం కాదు. ప్రభుత్వాధికారి అయి ఉండి అదనపు అడ్వకేట్ జనరల్ టీవి డిబేట్ లోకి ఎలా వస్తారు? అని బండారు ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు, విప్రో సిబ్బంది ముందుకు వచ్చి చంద్రబాబుకు మద్దతుగా నిలిచారని, పార్టీలకు అతీతంగా చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నారని అన్నారు. మాలో నిజాయితీ ఉంది. మీ దగ్గర ఆధారాలు లేవు. సీమెన్స్ సంస్థ నుంచి కేసు పెట్టించగలరా. విజయసాయి రెడ్డి నీతికబుర్లు ఆడుతున్నారు. విశాఖలో నీవు దోచుకున్న భూములు, కుంభకోణాలు ఎవరికి తెలియవు అని బండారు సత్యనారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మంచితనం ఉన్నవాళ్లు జైలు పాలయ్యారు : మాజీ ఎంపీ మాగంటి బాబు



పశ్చిమగోదావరి (చైతన్యరథం): చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నాయకులు చాలా బాగా స్పందిస్తున్నారు. పరదాల చాటున జగన్మోహన్ రెడ్డి పరిపాలన పోలీసుల వలయంలో జరుగుతుందని మాజీ మాగంటి బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కైకలూరు టీడీపీ ఆధ్వర్యంలో అధినేత నారా చంద్రబాబునాయుడుకు మద్దతుగా మేము సైతం అంటూ పార్టీ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్ష చేస్తున్న టీడీపీ నాయకులకు మాగంటి బాబు సంఘీభావం తెలిపారు.. మర్డర్లు చేసిన వాళ్ళు బయట తిరుగుతున్నారు. మంచితనం ఉన్నవాళ్లు జైలు పాలయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ బెయిల్ మీద తిరుగు తున్నాడు. స్పెషల్‌గా సెంట్రల్ గవర్నమెంట్ వాళ్లు ఇచ్చారా. ఏ సెంట్రల్ జైలు అయితే చంద్రబాబు కట్టించారో అ జైల్లోనే చంద్రబాబు పెట్టారు. జగన్ లండన్ వెళుతూ చంద్ర బాబు నాయుడుని జైల్లో పెట్టాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. వైఎస్సార్ పార్టీపై యుద్ధం చేయడానికి టీడీపీ పార్టీ సిద్ధంగా ఉందని మాగంటి బాబు స్పష్టం చేశారు.

# చంద్రబాబుపై కక్షతోనే అక్రమ అరెస్ట్: నారా రోహిత్



అమరావతి చైతన్యరథం: తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన చంద్రబాబునాయుడి అరెస్ట్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని సినీ నటుడు నారా రోహిత్ విమర్శించారు. ఈ చర్య కూర్చున్న కొమ్మను నరుక్కోవడమేనని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన రాజకీయ జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేసిన వ్యక్తిపై అవినీతి నిందలు మోపడం బాధను కలిగించింది. అవినీతి మా రక్తంలో లేదు. దొంగకు పాలనా పగ్గాలు ఇస్తే ఎంతటి విధ్వంసకాండ జరుగుతుందో ఏపీలో జరుగుతున్న పరిణామాలే నిదర్శనం. రాజకీయంగా చంద్రబాబుని ఎదుర్కోలేక ఇలా దొంగదారిలో కుట్రలు చేయడం పిరికిపంద చర్య.

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విషసంస్కృతిని అమలు చేస్తున్నారు. కక్షలు, కార్పణ్యాలను ప్రభుత్వ విధానంగా మార్చారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ, పాలకుల అవినీతిని క్షేత్రస్థాయికి తీసుకెళుతున్నారని చంద్రబాబుపై కక్ష కట్టారు. తమ అరాచక పాలన నుంచి ప్రజా దృష్టిని మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని చరిత్ర చెబుతోంది. జగన్ రెడ్డికి ప్రజా క్షేత్రంలో ఘోర పరాభవం తప్పదు. నింద నిజం కాదు. నిజాన్ని దాచలేరు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు. రాష్ట్రాన్ని గాడిన పెడతారు. నవ్యాంధ్రకు సరికొత్త సొబగులు అద్దుతారు. ధర్మాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కలిసికట్టుగా గళం విప్పాలి. సత్యమేవ జయతే...అని రోహిత్ ముగించారు.

# నరరూప రాక్షస పాలనలో బాబు భద్రతకు ముప్పు?

నాలుగున్నరేళ్లు గా జగన్ రెడ్డి నరరూప రాక్షస పాలనలో రాజకీయ ప్రత్యర్థులను వేటాడి వేధించడమే ప్రధాన ఎజెండా గా పాలన సాగింది సంక్షేమం పేరిట ప్రజాధనాన్ని పంచిపెడుతూ బలమైన ఓటు బ్యాంకును నిర్మించుకుంటూ, అదే సమయంలో కక్ష సాధింపులతో జేసీబీ, ఏసీబీ, పీసీబీలను అయన అస్త్రాలుగా మలచుకున్నారు. వీటితోపాటు సీఐడీ విభాగాన్ని ప్రత్యర్థుల పైకి ఉసికొల్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జ్ఞాపకాలు ఉండకూడదన్న ఉద్దేశంతో ముందుగా జేసీబీలను పంపి ప్రజావేదికను కూల్చివేయించారు. రాష్ట్రంలో అక్రమ నిర్మాణాలు ఉండకూడదన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని అప్పట్లో చాలామంది సమర్థించారు. ప్రజావేదికను అగమేఘాలపై కూల్చివేసిన అధికారులు రాష్ట్రంలోని ఇతర అక్రమ నిర్మాణాల గురించి మరిచిపోయి కేవలం ప్రతిపక్షమైన తెలుగుదేశం నాయకులకు చెందిన అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని కూల్చడానికే పరిమితమయ్యారు. అదే సమయంలో అవినీతి నిరోధక శాఖ. ఏసీబీని కూడా జగన్ రెడ్డి ప్రయోగించారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావుపై ఏసీబీ ద్వారా కేసులు నమోదు చేయించి చివరకు అయన ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తెచ్చి కోడెలను పొట్టన పెట్టుకొన్నారు. తర్వాత కాలుష్య నియంత్రణ మండలి.. పీసీబీకి పని కల్పించారు. పై నుంచి వచ్చిన ఆదేశాలతో పీసీబీ అధికారులు జువారీ సిమెంట్స్, అమర్ రాజా బ్యాటరీస్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీలను మూసివేయించారు.అనేక కంపెనీయులను వెళ్లగొట్టారు. ప్రజలు తనకు అసాధారణ అధికారం అప్పగించినందున చట్టాలు, రాజ్యాంగం తనకు అడ్డు రాకూడదని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి న్యాయవ్యవస్థతో ఘర్షణ పడ్డారు.పాలన న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఉండాలని సూచించిన న్యాయమూర్తులను సైతం బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడలేదు. నిబంధనలు, చట్టాలకు అనుగుణంగా వ్యవహరించవలసిన అధికారులు సైతం ముఖ్యమంత్రిని సంతృప్తిపరచడమే తమ ప్రథమ కర్తవ్యం అన్నట్టుగా ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయస్థానాలు అడ్డుపడిన ప్రతి సందర్భంలోనూ తప్పులను సరిదిద్దుకోకపోగా జగన్ అండ్ కో ఎదురుదాడికి పూనుకున్నారు.

చంద్రబాబుపై కోపంతో గానీ లేదా ఆయన జ్ఞాపకాలు ఉండకూడదన్న ఉద్దేశంతో గానీ రాజధాని అమరావతి ఉసురుతీసారు. అమరావతిని అంతమొందించడం కోసం మూడు రాజధానుల అంశాన్ని తెర మీదకు తెచ్చారు. మూడు రాజధానుల సంగతి దేవుడెరుగు, పురుడు పోసుకున్న రాజధాని అమరావతిని కూడా పురిట్లోనే గొంతు నులిమారు రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి కల్పించారు.పదేళ్ల క్రితం రాష్ట్రం విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్ ఎలా ఉండిందో ఇప్పుడూ అలాగే ఉంది. నాలుగున్నరేళ్లుగా రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు మచ్చుకు కూడా కానరావడం లేదు.నాలుగున్నరేళ్లగా ఒక్క అభివృద్ధి పథకానికి కూడా పునాది రాయి వేయలేదు. ప్రత్యేక హోదా వస్తేనే పరిశ్రమలు ఏర్పాటై యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఊదరగొట్టిన జగన్‌రెడ్డి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే మర్చిపోయారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు తెచ్చిన పరిస్థితి లేదు. తమ పిల్లలు తమలాగా బతకకూడదని, చదువుకుని మంచి ఉద్యోగాలు చేసుకోవాలనే కోరుకుంటారు. ఉద్యోగాలు లభించాలంటే పరిశ్రమలు, కంపెనీలు రావాలి. అప్పులు చేసి సంక్షేమం పేరిట పంచిపెట్టడమే అభివృద్ధి అని ఏ సామాజిక, అర్థిక శాస్త్రవేత్త కూడా చెప్పలేదు.రాష్ట్రంలో భావప్రకటనా స్వేచ్ఛ లేకుండా చేశారు. ప్రతిపక్షాలు నోరెత్తితే చాలు కేసులు పెట్టి లోపల వేస్తున్నారు. మీడియాను కట్టుబానిసగా మార్చుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో? అభివృద్ధి గురించి ఎంత ఆలోచిస్తున్నారో తెలియదు గానీ ప్రత్యర్థులను ఏయే కేసుల్లో ఇరికించాలనే దానిపై తాడేపల్లి ప్యాలెస్ తన దృష్టి అంతా కేంద్రీకరించినట్టు కనిపిస్తోంది.నాలుగున్నరేళ్ళు గడచిపోయాయి. ఆయనకు ఇక మిగిలింది ఆరు నెలలే ఈ సమయంలో ఆయన చేసేది కూడా ఏమిలేదు.

విషంలో పుట్టిన పురుగుకి విషమే ఆహారం అయినట్లు అరాచకుడికి అధికారం ఇస్తే అరాచకంతోనే రాజ్యమేలు తున్నారు. తాము అధికారంలో వున్నాం ఏదైనా చెయ్యు వచ్చు అనుకొంటున్నారు వైసీపీ నాయకులు. జగన్ పాలనలో ఐపీఎస్ లు,వైపిఎస్ లు గా మారిపోయారు. ఏపి పోలీసులు విధానం ఎమెర్జెన్సీ ని తలపిస్తోంది.పోలీసులు చట్ట నిబంధనలు ఏ మాత్రం పాటించడం లేదు.శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అధికార పక్షానికి సాగిల పడి వ్యవస్థ పరువు తీస్తున్నారు.పోలీసు అధికారులు అధికార పార్టీ నాయకుల అదేశాలను గుడ్డిగా అచరిస్తున్నారు.ముఖ్యమంత్రి మెప్పుకోసం ప్రజాస్వామ్యాన్నికాలరాస్తున్నారు. ప్రజలకు,ప్రతిపక్షాలకు రక్షణ కల్పించడంలో పోలీసులదే కీలక పాత్ర. పోలీసులు ప్రజల మానప్రాణాలను, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను, సంస్థలను,ప్రతిపక్షాలను కాపాడాలి. అందరి పట్ల సమధర్మం పాటించి అందరిలో అభిమానాన్ని చూరగొనాలి. అరాచకం,హత్యలు,భూ కబ్జాలు,హత్యాచారాలు పై ఉక్కుపాదం మోపాలి. చట్ట బద్ధంగా వ్యవహరించాలి. అప్పుడు మాత్రమే పోలీసులుపై గౌరవం పెరిగి ప్రజాస్వామ్య వ్యవస్థ తలెత్తుకొంటుంది. తమ తప్పులు ఎత్తి చూపే మీడియా ఉండకూడదు. తమను ప్రశ్నించే ప్రతిపక్షాలు ఉండ కూడదు అన్న విధంగా అంక్షలు విధించే పాపకార్యానికి పూనుకొన్నది జగన్ ప్రభుత్వం. ప్రజలు,ప్రజాస్వామ్య వాదులు ప్రభుత్వ అనాగరిక చర్యను తీవ్ర సమస్యగా గుర్తించి ఈ ధోరణి ని అడ్డుకోక పోతే ప్రజాస్వామ్యం బతికి బట్ట కట్టదు.ఆంధ్రప్రదేశ్ లో ప్రమాదకరమైన వ్యక్తి చేతిలో అధికారం వున్నది.రానున్నఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి రాజకీయ ప్రత్యర్థులను అడ్డు తొలగించు కోవడానికి కూడా వెనకాడని పరిస్థితి కనిపిస్తుంది అధికార పక్షంలో. నిరంకుశత్వం,అరాచకం,దాడులే ఆయుధంగా అధికారాన్ని తిరిగి నిలెబెట్టుకోవడానికి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పై దాడులకు తెగబడుతున్నది.జగన్ పాలనలోప్రధాన ప్రతిపక్ష నాయకుడి చంద్రబాబు భద్రత అందోళనకరంగా తయారైంది, వేధించడం,రౌడీయిజం చెయ్యడం,రాళ్ళ దాడులు చెయ్యడం,తప్పుడు కేసులు పెట్టడం వంటి వికృతాలు తారాస్థాయికి చేరాయి. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో వున్న చంద్రబాబు కు భద్రతలేదని, ఆయనకు ప్రాణహాని ఉందని అందరూ ఆందోళన చెందుతున్నారు. .కక్ష పూరిత జగన్ రెడ్డి పరిపాలనలో చంద్రబాబుకు జైలులో ప్రమాదం పొంచి ఉంది. అయన ఇప్పటివరకు ఎన్ఎస్‌జీ భద్రతలో ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబుకు జైలులో ప్రభుత్వం కల్పించిన భద్రతపై అనుమానం ఉంది. ఇప్పటికే ఆయనకు ప్రభుత్వం భద్రతను కుదించింది. సెంట్రల్ జైలులో కరడుగట్టిన నేరస్తులు ఉన్నారు. అందుకే చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు ఇవ్వండి అని సిద్ధార్థ లూథ్రా కోర్టులో వాదనలు వినిపించారు చంద్రబాబుకి హౌస్ కస్టడీ అక్కర్లేదని చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌ను తిరస్కరించింది ఏసీబీ కోర్టు . అన్నివిధాలుగా భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం చంద్రబాబు భద్రత పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చంద్రబాబు పూర్తి భద్రత మధ్యే ఉన్నారని బుకాయిస్తుంది.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రత్యర్థులను అడ్డుతొలగించుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న పరిస్థితుల్లో జైలులో చంద్రబాబు భద్రత అనుమానం వ్యక్తం అవుతుంది.చంద్రబాబు భద్రతపై భయంగా ఉందని వారి సతీమణి భువనేశ్వరి గారు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాదకర మైన వ్యక్తి చేతిలో అధికారం వుంది కావునా బాబు భద్రత పై అనుమానాలున్నాయి.గతంలో వైఎస్ హయాంలో పరిటాల హత్యకేసులో ముద్దాయిలుగా వున్న ఇద్దరు వ్యక్తులను జైలు లోనే చంపించిన విషయం ప్రజలు మరిచిపోలేదు.ఇప్పటికే ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం చంద్రబాబు కు వున్న ఎన్ ఎస్ జి భద్రతా సిబ్బందిని తొలగిస్తే ఆయన ఫినిష్ అవుతాడు అని మాట్లాడారు.కావునా జగన్ ప్రభుత్వాన్ని,జగన్ ఆడమనట్లు అడుతున్న పోలీసులను నమ్మడానికి వీలులేదు.కావునా జగన్ నర రాక్షస పాలనలో బాబు గార్కి భద్రతకు ముప్పు పొంచి వున్నది.

## చంద్రబాబు భద్రతకు ముప్పు ఉంది: మురళీమోహన్



హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ కావడం పట్ల మాజీ ఎంపీ, ప్రముఖ నటుడు, నిర్మాత మురళీమోహన్ స్పందించారు. జైల్లో చంద్రబాబు భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతుండం పట్ల కూడా మురళీమోహన్ స్పందించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జైళ్లలో కూడా హత్యలు జరిగిన ఘటనలు ఉన్నాయని, జైల్లో చంపేయడం పెద్ద విషయం కాదని అభిప్రాయపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబుకు అధిక భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జడ్ ప్లస్ భద్రత ఉన్నప్పటికీ జైల్లోకి చంద్రబాబు భద్రతా సిబ్బందిని అనుమతించరని, రేపు ఆయనకేమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని మురళీమోహన్ స్పష్టం చేశారు. తాను గతంలో రాజమండ్రి ఎంపీగా పనిచేశానని, తనకు అక్కడి వివరాలు మొత్తం తెలుసని అన్నారు. సెంట్రల్ జైలు గురించి కూడా తెలుసని చెప్పారు. రాజమండ్రి జైలులో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ కూడా ఉందని మురళీమోహన్ వెల్లడించారు. అక్కడి ఖైదీలతో పెట్రోలు బంకులు ఏర్పాటు చేయించారని, నేత పనులు, వెల్డింగ్ పనులు, ఐరన్ వర్క్స్, బీరువాలు, స్కూలు బెంచీల తయారీలోనూ ఖైదీలకు శిక్షణ ఇచ్చారని వివరించారు. ఇక్కడి ఖైదీలకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమం అమలు చేస్తున్నారని, వారు సొంతంగా సంపాదించుకునేలా వృత్తిపనులు నేర్పిస్తున్నారని మురళీమోహన్ తెలిపారు. స్కిల్ డెవలప్ మెంట్ ఇలా ఎంతోమందికి ఉపయోగపడుతోందని అన్నారు. గతం వారం రోజులుగా పేపర్లలో చూస్తే... మా పిల్లలు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కారణంగా మంచి ఉద్యోగాల్లో ఉన్నారని వారి తల్లిదండ్రులు చెబుతుండడం చూడొచ్చని మురళీమోహన్ వివరించారు. దాని వల్ల ఎంత లబ్ధి పొందారో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. చివరి వరకు నిలబడేవి నీతి, నిజాయతీ మాత్రమేనని, రేపు ప్రజల తీర్పు తర్వాత ఏం జరుగుతుందో చూడండి అంటూ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## మళ్లీ ఆ వెంకటేశ్వరస్వామే చంద్రబాబును కాపాడతాడు : రాఘవేంద్రరావు

**- గతంలో చంద్రబాబును అలిపిరి బాంబ్ బ్లాస్ట్ నుంచి కాపాడాడని వెల్లడి**

హైదరాబాద్ : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రిమాండ్ ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును జైలు నుంచి బయటికి తీసుకువచ్చేందుకు ఆయన న్యాయవాదులు తీవ్రంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఆసక్తికరం గా స్పందించారు. గతంలో చంద్రబాబు శ్రీ వెంకటేశ్వరస్వామి కృపా కటాక్షాలతో అలిపిరి బాంబ్ బ్లాస్ట్ నుంచి క్షేమంగా బయటపడ్డారని వెల్లడించారు. ఇప్పుడు కూడా ఆ స్వామి వారే చంద్రబాబును కాపాడతారని రాఘవేంద్రరావు స్పష్టం చేశారు. వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో చంద్రబాబు ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా జైలు నుంచి తప్పకుండా బయటపడతారని పేర్కొన్నారు. స్కిల్ కేసులో చంద్రబాబు అరెస్ట్ అయిన తర్వాత సినీ రంగం నుంచి స్పందించిన మొదటి వ్యక్తి రాఘవేంద్రరావే.



## ఇంతకింతా అనుభవిస్తారు : అశ్వనీదత్



హైదరాబాద్ : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై ప్రముఖ సినీ నిర్మాత అశ్వనీదత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజు తెలుగు ప్రజలకు దురదృష్టకరమైన రోజు అని అయన అభిప్రాయపడ్డారు. ఈ దేశానికి గొప్ప ప్రైమ్ మినిస్టర్, గొప్ప లోక్ సభ స్పీకర్‌ను, గొప్ప రాష్ట్రపతిని ఇచ్చిన ది గ్రేట్ లెజెండరీ చంద్రబాబును ఇంత దుర్మార్గంగా అరెస్ట్ చేయడంపై అశ్వనీదత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ కేసుల్లో టీడీపీ నేతలను అరెస్ట్ చేసి లేనిపోని బీభత్సం చేసిన వారికి కచ్చితంగా పుట్టగతులు ఉండవని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన పనికి పరిష్కారం ఎన్నో రోజుల్లో లేదని... మూడు, నాలుగు నెలల్లో ఎన్నికలు రాగానే వాళ్లు శిక్షను అనుభవిస్తారని చెప్పారు. అటు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ప్రభంజనం సృష్టించబోతుందని అశ్వనీదత్ జోస్యం చెప్పారు. 175 సీట్లకు కచ్చితంగా 160 సీట్లను టీడీపీ గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జగన్ ఒక మూర్ఖుడు : రేణుకా చౌదరి

**- సాక్ష్యాధారాలు లేకుండా చంద్రబాబు అరెస్ట్ చేయడమేంటని విమర్శ**

**- త్వరలోనే మదం తగ్గుతుందని వ్యాఖ్యలు**

హైదరాబాద్: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ నేత రేణుకా చౌదరి ఘాటుగా స్పందించారు. ఏపీ సీఎం జగన్ పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్‌ను ఒక మూర్ఖు డిగా, మానసిక రోగిగా అభివర్ణించారు. అసలు జగన్ మోహన్ రెడ్డి 'స్కిల్ డెవలప్ మెంట్' కు ఎవరూ సరితూగరని ఎద్దేవా చేశారు. మోసాలు చేయడానికి, బాబాయ్ ని చంపుకోవడంలోనూ, తండ్రి శవం వద్ద సంతకాల కోసం ప్రయత్నించడం లోనూ అయన 'స్కిల్' అందరికీ తెలిసిందేనని వ్యంగ్యం ప్రదర్శించారు. అధికార దాహంతో జగన్ రొప్పుతున్నాడని, అతి త్వరలో అతడి మదం తగ్గుతుందని రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు.



ఆ సీఐడీ పోలీస్ సంస్థ ఏంటండీ బాబూ... ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా, ఎలాంటి లోపాలు లేకుండా అరెస్ట్ చేస్తారా? జగన్ ఒక మెంటల్ కేసు. రాజ్యాంగంలో ఒక మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రతి ఐదేళ్లకు ఇలాంటి నాయకులకు మానసిక వైద్య పరీక్షలు చేసి, మానసికంగా సరిగ్గా ఉన్నారా లేదా అనేది నిర్ధారించాలి. ఇంతవరకు ఒక్క రాజధానే రాలేదు కానీ, మూడు రాజధానులు అని మాట్లాడిన మూర్ఖుడు జగన్. ఒక మాజీ ముఖ్యమంత్రితో వ్యవహరించే తీరు ఇలాగేనా?" అంటూ రేణుకా చౌదరి మండిపడ్డారు.

## టీడీపీకి 151కి పైగా సీట్లు వస్తాయి : గోనె ప్రకాశ్ రావు

**- జగన్ శాడిస్ట్ గా వ్యవహరిస్తున్నాడని విమర్శ**



హైదరాబాద్ : టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుపై తెలంగాణ నేత, మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు అరెస్ట్ టీడీపీకి ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం ఖాయమని అన్నారు. గత ఎన్నికల రికార్డును సైతం బద్దలు కొడుతూ టీడీపీ 151కి పైగా సీట్లను గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. చంద్రబాబు మళ్లీ సీఎం కావడం ఖాయమని... ఆయన నెత్తిమీద జగన్ పాలు పోశారని అన్నారు. జగన్ శాడిస్టులా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. ప్రాథమిక ఆధారాలతో చంద్రబాబును అరెస్ట్ చేశామని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం సిగ్గుచేటని అన్నారు.

చైతన్యరథం

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు




మైదుకూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్ష




పెదనలో నియోజకవర్గంలో శ్రేణుల ఆందోళన




బనగానపల్లె నియోజకవర్గంలో రిలే నిరాహార దీక్ష
బీసీ జనార్ధన్ రెడ్డి



ఉంగుటూరులో శ్రేణుల రిలే నిరాహారదీక్ష




కడప జిల్లా బద్వేలులో రిలే నిరాహార దీక్ష



రాజమహేంద్రవరంలో నిరసన దీక్ష



ప్రొద్దుటూరులో జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో



తాడేపల్లిగూడెంలో ప్రత్యేక యాగం చేసిన శ్రేణులు




కోవూరులో పోలంరెడ్డి దినేష్ రెడ్డి నిరసన దీక్ష



ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో




కడప జమ్మలమడుగులో రిలే నిరసన దీక్ష



రాజానగరంలో బొడ్డు వెంకటరమణ ఆధ్వర్యంలో




కదిరిలో మేము సైతం రిలే నిరాహార దీక్ష



గన్ని కృష్ణ చేపట్టిన యాగంలో పాల్గొన్న టీడీపీ నేతలు



చంద్రగిరిలో పులివర్తి నాని ఆధ్వర్యంలో

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు

చైతన్యరథం



నెల్లూరులో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి నిరసన దీక్ష


మచిలీపట్నంలో కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణ నిరసన దీక్ష


చిత్తూరులో రిలే నిరాహార దీక్షలు చేపట్టిన శ్రేణులు


ఆళ్లగడ్డలో భూమా అఖిలప్రియ నిరసన దీక్ష


డోన్ పట్టణంలో రిలే నిరసన దీక్ష చేస్తున్న చిత్రం


కావలిలో మాలేపాటి దీక్షలో కూర్చున్న మాలేపాటి


పుట్టపర్తిలో కొబ్బరికాయలు కొడుతున్న పల్లె రఘునాథ రెడ్డి


నంద్యాల నియోజకవర్గంలో నిరసన దీక్ష


తిరువూరులో శ్రేణుల నిరసన రిలే నిరాహార దీక్ష


హిందూపురంలో దేశం శ్రేణుల నిరసన దీక్ష


రేపల్లి నిరసన తెలుపుతున్న శ్రేణులు


తాడికొండలో తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన


మండపేటలో వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో


తాడిపత్రిలో నిరసన తెలుపుతున్న నేతలు


అవనిగడ్డలో శ్రేణుల నిరాహార దీక్ష

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు

చైతన్యరథం


ప్రత్తిపాడులో శ్రేణుల నిరసన


రిలే నిరాహార దీక్ష చేపట్టిన జేసీ అస్మిత్ రెడ్డి



కొండెపిలో కార్యకర్తల రిలే నిరాహార దీక్ష


విజయవాడలో దీక్ష చేపట్టిన గద్దె రామ్మోహన్ రావు


అమలాపురంలో శ్రేణుల నిరాహార దీక్ష


కమలాపురంలో మేము సైతం అంటున్న కార్యకర్తలు


తిరుపతిలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన నేతలు



రాయచోటిలో రమేష్ కుమార్ రెడ్డి


రైల్వే కోడూరు నియోజకవర్గంలో నేతల నిరసన


ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదోనిలో శ్రేణుల నిరాహార దీక్ష


గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో


శ్రీకాకుళంలో గుండ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిరసన


చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఆధ్వర్యంలో నిరాహార దీక్ష


శ్రీశైలం బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో దీక్ష


గుంటూరులో అఖిల పక్షం ఆధ్వర్యంలో రిలే దీక్ష

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు




గోపాలపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న శ్రేణులు


గుంటూరులో కోవెలమూడి రవీంద్ర ప్రత్యేక ప్రార్థనలు


నరసన్నపేటలో బగ్గురమణమూర్తి ఆధ్వర్యంలో


రాజోలులో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యరావు దీక్ష



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


ఎమ్మిగూరులో బీ.వీ జయనాగేశ్వరరావు నిరసన దీక్ష



కందుకూరులో నిరాహార దీక్ష చేపట్టిన ఇంటూరి


అనకాపల్లిలో తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత


రాజంపేటలో రిలే నిరాహార దీక్ష


విజయవాడలో ఆందోళన వ్యక్తంచేస్తున్న టీడీపీ నేతలు


అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణ దీక్ష


గుడిలో కొబ్బరికాయలతో దేవుడ్ని ప్రార్థిస్తున్న రావి, కార్యకర్తలు


పార్వతీపురం మన్యంలో


పశ్చిమగోదావరి భీమడోలులో


కనిగిరిలో తెలుగు మహిళల ఆందోళన

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు



ఒంగోలులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్షలు


శ్రీకాళహస్తిలో రిలే నిరాహార దీక్ష


తిరువూరులో నిరాహార దీక్షకు జనసేన కార్యకర్తల సంఘీభావం


పాణ్యంలో అన్నగారికి నివాళులర్పిస్తున్న చిత్రం


మడకశిరలో శ్రేణుల ప్రత్యేక పూజలు


అనంతపురం అర్బన్ లో ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో



నెల్లూరులో కోటంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, పనబాక లక్ష్మీల దీక్ష


ఉరవకొండలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


జగ్గయ్యపేటలో నెట్టెం రఘురామ్, శ్రీరామ్ తాతయ్య ల దీక్ష


రాయదుర్గంలో టీడీపీ శ్రేణుల నిరాహార దీక్ష


గుంతకల్లులో జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో రిలే దీక్ష


మైలవరంలో దేవినేని ఉమా రిలే నిరాహార దీక్ష


మాదినేని ఉమా రిలే నిరాహార దీక్ష


శింగనమలలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష


నందిగామ పట్టణంలో

# చంద్రన్నకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు



గూడూరులో పాశం సునీల్ నిరసన రిలే దీక్ష



దర్శిలో శ్రేణుల రిలే నిరాహార దీక్ష



గిద్దలూరులో కార్యకర్తల నిరసన దీక్ష



కొత్తపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



రంపచోడవరంలో వంతల రాజేశ్వరీ, టీడీపీ నాయకుల దీక్ష



కాకినాడలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను సందర్శించిన జ్యోతుల నవీన్



యర్రగొండపాలెంలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష




కోనసీమ జిల్లాలో శ్రేణుల ఆందోళన



గురజాలలో టీడీపీ శ్రేణుల నిరసన



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో



గన్నవరంలో టీడీపీ శ్రేణుల నిరసన




నరసరావు పేటలో నేతల రిలే నిరాహార దీక్ష



వెంకటగిరిలో శ్రేణుల ఆందోళన



పిఠాపురంలో రిలే నిరాహార దీక్ష



పెద్దాపురంలో ఎమ్మెల్యే చినరాజప్ప రిలే నిరాహార దీక్ష

# కేరళలో అంతకంతకూ విజృంభిస్తోన్న నిఫా వైరస్

- కంటైన్‌మెంట్ జోన్లుగా 7 గ్రామ పంచాయితీలు గుర్తింపు..
- స్కూల్స్, ఆఫీసులు బంద్



కేరళ : కేరళలో నిఫా వైరస్ విజృంభిస్తోంది. ఈ వైరస్ అంతకంతకూ వ్యాప్తి చెందుతుండంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. నిఫా వైరస్ ప్రభావం ఎక్కువగా ఉన్న కోజికోడ్ జిల్లా వ్యాప్తంగా హైఅలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాలో నిఫా వైరస్ కారణంగా ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మరణించిన వారితో సన్నిహితంగా ఉన్న వారితో పాటు మొత్తం 130 మంది రక్త నమూనాలను సేకరించి పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపింది. కోజికోడ్‌లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేసింది. మరోవైపు జిల్లాలోని ఏడు గ్రామ పంచాయితీలు తిరువళ్లూర్, కుట్టియేడి, కయక్కోడి, విల్లయపల్లి, కవిలుంపర, అయన్‌చేరి, మరుతోంకరలను కంటైన్‌మెంట్ జోన్ లుగా ప్రకటించింది. ఆ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను, కార్యాలయాలను అధికారులు మూసివేశారు. వైరస్ ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా పటిష్ఠ చర్యలు చేపట్టారు. అదేవిధంగా నిఫా వైరస్ హెచ్చరికల నేపథ్యంలో పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) బృందాలు కేరళకు చేరుకున్నాయి. కోజికోడ్ మెడికల్ కాలేజీలో మొబైల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి నిఫా పరీక్షలను చేపడుతున్నారు.

**ఎలా వ్యాపిస్తుంది..**

దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు నమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ముఖ్యంగా తుంపర్లు, ముక్కు నుంచి, నోటి నుంచి వచ్చే ద్రవాల ద్వారా సోకుతుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

**లక్షణాలు, చికిత్స?**

వైరస్ సోకిన వారికి జ్వరం, తలనొప్పి, దగ్గు, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండటం, అలసట లాంటి లక్షణాలు ఉంటాయి. వైరస్ సోకిన వారిలో దాదాపు 75% మంది మరణించే అవకాశముంది. దీనికి ప్రత్యేకమైన చికిత్సగానీ, ఔషధాలుగానీ లేవు. కాబట్టి మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం.

## దేశ వ్యాప్తంగా ర్యాలీలు.. తొలి ర్యాలీ భూపాలోనే..

- కీలక నిర్ణయాన్ని ప్రకటించిన సమన్వయ కమిటీ



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీపై పోరా టానికి ఏర్పడిన విపక్ష ఇండియా కూటమి దేశవ్యాప్తంగా సంయుక్త ర్యాలీలు నిర్వహించేందుకు నిర్ణయించింది. తొలి ర్యాలీ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లో అక్టోబర్‌లో నిర్వహించనుంది. ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్ నివాసంలో బుధవారం సాయంత్రం జరిగిన ఇండియా బ్లాక్ సమన్వయ కమిటీ తొలి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. డి.రాజా, జావెద్ అలీ, కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, గుర్దీప్ సింగ్ సప్పల్, టీఆర్ బాలు, తేజస్వి యాదవ్ ఈ సమావేశానికి హాజరయ్యారు. సమన్వయ కమిటీ సభ్యులైన జేడీయూ నేత లలన్ సింగ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ వివిధ కారణాల రీత్యా సమావేశంలో పాల్గొనలేదు.

**సమన్వయ కమిటీ నిర్ణయాలు..**

దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సంయుక్త బహిరంగ సభలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించినట్లు సమావేశానంతరం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్), ఇండి యా బ్లాక్ సమన్వయ కమిటీ, ఎలక్షన్ స్ట్రాటజీ కమిటీ సభ్యుడు కేసీ వేణుగోపాల్ తెలిపారు. అక్టోబర్ తొలి వారంలో భోపాల్‌లో ఇండియా కూటమి తొలి సంయుక్త ర్యాలీ నిర్వహించనున్నట్లు చెప్పారు. బీజేపీ హయాంలో ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, అవినీతి వంటి అంశాలను తాము లేవనెత్తనున్నట్లు చెప్పారు. జన గణన అంశాన్ని లేవనెత్తేందుకు కూడా పార్టీలు అంగీకరించాయని, సీట్ల పంపకాలను నిర్ణయించేందుకు ఉద్దేశించిన ప్రక్రియ ప్రారంభించాలని కూడా సమన్వయ కమిటీ నిర్ణయించిందని వివరించారు. సమన్వయ కమిటీ తొలి సమావేశంలో 12 పార్టీల సభ్యులు హాజరయ్యారని కేసీ వేణుగోపాల్ వివరించారు.

# జీ-20 సక్సెస్.. పోలీసులతో ప్రధాని డిన్నర్ ప్లాన్

ఢిల్లీ : 20 దేశాల అధినేతలు, అడుగడుగునా భద్రత, తమ ప్రాణాలు ఫణంగా పెట్టినా వారి ప్రాణాలు కాపాడాలి. ఢిల్లీ పోలీసులకు కత్తి మీద సాము. అయినా వారు ఆ పనిని సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. ప్రధాని మనసు దోచుకున్నారు. అందుకే మోదీ వారితో డిన్నర్ ప్లాన్ చేశారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా ప్రతి జిల్లా నుండి కానిస్టేబుల్స్, ఇన్‌స్పెక్టర్స్ వరకు - గత వారాంతంలో శిఖరాగ్ర సమావేశంలో తమ డ్యూటీని అద్భుతంగా చేసిన సిబ్బంది జాబితాను కోరినట్లు సమాచారం. జీ-20 సమ్మిట్‌ను విజయవంతం చేయడంలో భాగమైన ప్రతి ఒక్కరి సహకారాన్ని గుర్తించే ప్రయత్నంలో, ప్రధాని నరేంద్ర మోడీ ఈ వారం ఢిల్లీ పోలీసు సిబ్బందితో విందు చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ జాబితాలో 450 మంది సిబ్బంది ఉంటారని భావిస్తున్నారు. వీరంతా ఢిల్లీ పోలీస్ కమిషనర్ అరోరాతో పాటు, జీ-20 సమ్మిట్ వేదికగా ఉన్న భారత్ మండపంలో ప్రధానితో కలిసి విందు చేసే అవకాశం ఉంది. ఒక పెద్ద విజయంలో పాల్గొన్న వ్యక్తుల ప్రయత్నాలను ప్రధాని మోదీ గుర్తించడం ఇది మొదటసారి కాదు. మేలో, కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి ముందు, దాని నిర్మాణంలో పాల్గొన్న కార్మికులను ఆయన సత్కరించారు. ఈ వారం ప్రారంభంలో, సంజయ్ అరోరా జీ-20 సమ్మిట్‌కు చేసిన కృషికి కొంతమంది ఢిల్లీ పోలీసు సిబ్బందికి పోలీసు కమిషనర్ ప్రత్యేక ప్రశంస సర్టిఫికేట్‌ను కూడా ప్రధానం చేశారు. అత్యున్నత స్థాయి




వ్యక్తుల భద్రత, గోప్యతను నిర్ధారించడానికి, స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ మరియు ఢిల్లీ పోలీసు సిబ్బంది నాయకులు, వారి ప్రతినిధి బృందాలు బస చేసిన హోటళ్లకు కూడా కోడ్ పదాలను ఉపయోగించారు. యుఎస్ ప్రెసిడెంట్ జో బిడెన్ బస చేసిన ఐటీసి మౌర్య షెరటన్‌కు 'పండోరా' అనే కోడ్, షాంగ్రి-లా పేరును 'సమారా' అనే కోడ్ ను ఉపయోగించారు. అందులో యూకే ప్రధాన మంత్రి రిషి సునక్, అతని భార్య అక్షతా మూర్తి బస చేశారు. నేతలు వెళ్లే ప్రదేశాలకు కూడా కోడ్ వర్డ్స్ వాడారు. రాజ్‌ఘాట్‌ను 'రుద్‌పూర్' అని, శిఖరాగ్ర సమావేశం జరిగిన ప్రగతి మైదాన్‌ను 'నికేతన్' అని పిలిచారు.

# కార్లలో ఆరు ఎయిర్ బ్యాగ్‌లపై కేంద్రమంత్రి నితిన్



ఢిల్లీ : ప్రస్తుతం కార్లలో ఆరు ఎయిర్ బ్యాగ్‌లపై చర్చ జరుగుతున్నది. కారు ప్రమాదాలు జరిగిన సమయంలో మరణాలను తగ్గించేందుకు ఆరు బ్యాగులను అమర్చాలని ఆదేశించింది. ఈ ఏడాది అక్టోబర్ ఒకటి నుంచి కొత్త నిబంధనలు అమలులోకి తీసుకు వస్తున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. గడువు సమీపిస్తున్న దరిమిలా కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. కార్లలో ఆరు ఎయిర్ బ్యాగులను తప్పనిసరి చేయబోవడం లేదని ప్రకటించారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఏఎంసీ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది కొత్త క్రాష్ టెస్ట్ రూల్స్‌ను అమలు చేసిన తర్వాత.. కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగుల నిబంధనలు అమలులోకి తీసుకువస్తామన్నారు.

దేశంలోని అనేక వాహన తయారీ సంస్థలు ఇప్పటికే తమ కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను అందిస్తున్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కంపెనీలు సైతం ప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రస్తుతం వినియోగదారులకు సైతం భద్రతపై అవగాహన పెరిగిందని, ఈ క్రమంలో ఆరు ఎయిర్ బ్యాగ్‌లను అందించే వాహనాలకు డిమాండ్ పెరిగిందని చెప్పారు. అయితే, గతేడాదిలో కేంద్రమంత్రి కొత్త ప్యాసింజర్ కార్లలో ఆర్ ఎయిర్‌బ్యాగులను తప్పనిసరి చేస్తున్నట్లు ప్రకటించారు. గతేడాది టాటా అండ్ సన్స్ మాజీ చైర్మన్ సైరస్ మిస్త్రీ కారు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన కారు వెనుక సీటులో కూర్చున్న సమయంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై కేంద్ర రవాణా శాఖ సమగ్రంగా అధ్యయనం చేసింది. ఈ క్రమంలో కారు ముందు సీట్లో కూర్చున్న వారేకాకుండా వెనుకసీట్లో కూర్చున్న వారు సైతం సురక్షితంగా ఉండాలన్న ఉద్దేశంతో సరికొత్త నిబంధనలు తీసుకువస్తున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించారు.

# నకిలీ ఆర్మీ కల్నల్ అరెస్ట్..

- ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట రూ.40 కోట్లకుపైగా మోసం

న్యూఢిల్లీ : కల్నల్‌గా నటిస్తూ ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఓ రిటైర్డ్ సైనికుడిని ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ మంగళవారం (సెప్టెంబర్ 12) అరెస్ట్ చేసింది. ఎంతో మంది యువతను మోసం చేసి కోట్ల సొమ్మును కొల్లగొట్టడంతో యూపీలోని గంగా నగర్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కేసును ఎస్టీఎఫ్ దర్యాప్తు చేస్తోంది. మోసానికి పాల్పడిన నిందితుడు రూ.40 కోట్లకు పైగా ఆస్తులను వెనకేసినట్లు విచారణలో తేలింది.

ఆర్మీ ఉద్యోగాల పేరిట నిరుద్యోగ యువతకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు జారీ చేస్తోన్న నకిలీ ఆర్మీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను ఉత్తరప్రదేశ్ పోలీస్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అరెస్టు చేసింది. ఈ కేసులో నకిలీ కల్నల్ సత్యపాల్ యాదవ్‌ను విచారించగా పలు షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఎస్టీఎఫ్‌కి



అందిన సమాచారం ప్రకారం నకిలీ కల్నల్ కుటుంబం మొత్తం మోసానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఆర్మీ రిక్రూట్‌మెంట్ పేరిట యువతను మోసం చేస్తూ దాదాపు రూ.40 కోట్లకు పైగా విలువైన చర, స్థిరాస్తులను సంపాదించారు. ఈ క్రమంలో దాదాపు 34 మంది నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఒక్కొక్కరి నుంచి రూ.10 నుంచి 15 లక్షలు తీసుకున్నట్లు దర్యాప్తులో బయటపడింది. నిందితుడి కొడుకు, కుటుంబం మొత్తం కలిసి ఈ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కేసు గురించి ఏఎస్పీ, ఎస్టీఎఫ్ బ్రిజేష్ సింగ్ మాట్లాడుతూ..

మీరట్‌లోని గంగా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కసేరుబక్సర్ ప్రాంతంలోని నకిలీ కల్నల్ డీఎస్ చౌహాన్ నివాసంపై సోమవారం ఎస్టీఎఫ్ ఆకస్మిక దాడులు చేశారు. బులంద్‌షహర్ జిల్లాకు చెందిన నిందితుడు అసలు పేరు సత్యపాల్ సింగ్ యాదవ్. నిందితుడికి రజత్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. దాడి సమయంలో వీరిద్దరు ఇంట్లో కనిపించలేదు. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సత్యపాల్ పదవీ విరమణ చేసినప్పుడు అతని ఖాతాలో రూ.4 లక్షల 30 వేలు ఉన్నాయి. మోసం చేసి రూ.40 కోట్ల ఆస్తిని సంపాదించాడు. కల్నల్ యూనిఫాం ధరించి మోసాలకు పాల్పడేవాడు. నిందితుడి ఇంటి నుంచి 8 నకిలీ గుర్తింపు కార్డులు, 2 మొబైల్ ఫోన్లు, 5 రబ్బర్ స్టాంపులు, 1 ప్రింటర్, 5 జాయినింగ్ లెటర్లు, 38 స్పీడ్ పోస్ట్ స్లిప్‌లను ఎస్టీఎఫ్ స్వాధీనం చేసుకుంది.

వివిధ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులను మోసం చేసిన సత్యపాల్ సింగ్ యాదవ్ తనను తాను రిక్రూట్‌మెంట్ బోర్డు కల్నల్‌గా పరిచయం చేసుకునేవాడు. కేవలం 10వ తరగతి మాత్రమే ఉత్తీర్ణుడైన సత్యపాల్ సింగ్ యాదవ్ 1985లో ఆర్మీలో చేరాడు. 2003లో నాయక్ ర్యాంక్‌తో భారత సైన్యంలో పనిచేసి రిటైరయ్యాడు. మూడేళ్ల తర్వాత సత్యపాల్‌కు పక్షవాతం వచ్చింది. ఆ తర్వాత డబ్బు సంపాదించేందుకు మోసాలు ప్రారంభించాడు. దాడి సమయంలో సత్యపాల్ తన ఇంట్లోనే ఉండి సైన్యంలో రిక్రూట్‌మెంట్ గురించి కొంతమంది యువతతో మాట్లాడుతూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సత్యపాల్ కల్నల్ డ్రెస్‌లో కనిపించేవాడు. అక్కడే ఉన్న మరి కొందరు యువకులు ఆర్మీ డ్రెస్‌లో ఉండటంతో బాధితులకు అనుమానం వచ్చేది కాదు. అంతేకాకుండా అతను కల్నల్ నేమ్‌ప్లేట్‌ను కూడా తయారు చేసిపెట్టుకున్నాడు.

**నకిలీ కల్నల్ మోసం ఎలా బయటపడిందంటే..**

ఓ వ్యక్తి తన సోదరిని ఆర్మీలో ఎల్‌డీసీ క్లర్క్‌గా రిక్రూట్‌మెంట్ ఇప్పిస్తానని నమ్మబలికి రెండేళ్ల క్రితం నిందితుడికి రూ.16 లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత ఈ ఏడాది మే నెలలో యువకుడి సోదరి పేరు మీద సత్యపాల్ జాయినింగ్ లెటర్ ఇచ్చాడు. ఆ లెటర్ తీసుకుని మే 7వ తేదీన జాయినింగ్ లెటర్‌తో లక్నోలోని రిక్రూట్‌మెంట్ ఆఫీస్ హెడ్ క్వార్టర్‌కు వెళ్లగా ఈ మోసం బయటపడింది. దీంతో అప్రమత్తమైన ఆర్మీ అధికారులు సత్యపాల్ యాదవ్ నివాసంపై దాడి చేసి అరెస్ట్ చేశారు. పూణేలో కల్నల్ కారును తాను నడిపేవాడినని, అందుకే కల్నల్ మాట్లాడే విధానం, ఇతర వివరాలు తనకు తెలుసునని పోలీసులకు చెప్పాడు.

# రష్యా చేరుకున్న ఉత్తర కొరియా నియంత 'కిమ్'

- ప్రపంచం దృష్టి పుతిన్‌తో భేటీపైనే
- ఆయుధాల డీల్ అంటున్న అమెరికా
- అదే జరిగితే.. రష్యా మరింత ఒంటరి

రష్యా : ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ రష్యా చేరుకున్నారు. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో ఆయన భేటీకి ముహూర్తం ఖరారైనా.. వేదిక ఎక్కడనే విషయాన్ని ఇరుదేశాలు రహస్యంగా ఉంచాయి. వ్లాదిస్వోస్టాక్‌లో వీరిద్దరి భేటీ ఉంటుందని అంచనాలున్నా.. కిమ్ ప్రత్యేక రైలు రష్యాకు చేరుకున్నాక.. రాజ్డోల్నయా నదిని దాటి.. ఉసోరిస్క్ మీదుగా వోస్టోక్నీ వైపు సాగుతోంది. అయితే.. కొవిడ్ కల్లోలం ప్రారంభమైనప్పటి నుంచి దేశం విడిచి బయటకు వెళ్లని కిమ్ సడెన్‌గా రష్యాకు ఎందుకు వెళ్లారు? పుతిన్‌తో ఏ అంశంపై చర్చలు జరుపుతారు? అమెరికా నిఘా సంస్థలు చెబుతున్నట్లుగా ఇరు దేశాల అధినేతల ఆయుధాల డీల్ కుదుర్చుకోనున్నారా? ఉక్రెయిన్‌పై దురాక్రమణతో అంతర్జాతీయ సమాజం.. ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు, అమెరికా నుంచి వేటిని రష్యా ఎదుర్కొంటోంది. ఐక్యరాజ్య సమితి ఆంక్షలను ఎదుర్కొంటున్న ఉత్తర కొరియా నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తే.. రష్యా మరింత ఒంటరి అవుతుందనే వాదనలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచం దృష్టంతా.. కిమ్-పుతిన్ భేటీపైనే ఉంది.

**ఆయుధ బేహారి.. అయినా..!**

రష్యాకు ఆయుధ బేహారిగా పేరుంది. అయితే.. ఉక్రెయిన్‌పై దురాక్రమణ తర్వాత తన అమ్ముల పొదిలో ఉన్న క్షిపణులను ఎడాపెడా వాడేసింది. ఏడాదిన్నర గడుస్తున్నా యుద్ధం ఒక కొలిక్కి రాకపోగా.. పాశ్చాత్య దేశాలు, అమెరికా అండతో ఉక్రెయిన్ గట్టి ఎదురు దాడికి దిగుతోంది. ఈ యుద్ధం ద్వారా రష్యా పదివేలకు పైగా యుద్ధ ట్యాంకులు, ఆర్టిలరీ వ్యవస్థలు, డ్రోన్లను కోల్పోయిందని సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస(సీఎస్ఐఎస్) గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. యుద్ధాన్ని కొనసాగించేందుకు రష్యా ఆయుధాల లేమిని ఎదుర్కొంటోందని సీఎస్ఐఎస్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆయుధాల కొనుగోలు





పుతిన్ ఎదురు చూస్తున్నారంటూ అమెరికా నిఘా సంస్థలు నెలరోజుల క్రితమే వెల్లడించాయి.

**ఉత్తర కొరియాపై ఆంక్షలు**

కిమ్ జోంగ్-2 హయాంలో ఉత్తర కొరియాలో అణుపరీక్షలు జరపడంతో.. 2000 సంవత్సరంలో ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఆ దేశంపై ఆంక్షలు విధించింది. భద్రతామండలిలో జరిగిన తీర్మానానికి అప్పట్లో రష్యా కూడా బాహాటంగా మద్దతిచ్చింది. ఆంక్షలు కొనసాగుతున్న దేశాలతో ఐరాస సభ్యదేశాలు ఎలాంటి ఆయుధాలను కొనుగోలు చేయకూడదనే నిబంధన ఉంది. అప్పట్లో ఆంక్షలకు మద్దతిచ్చిన రష్యా.. ఇప్పుడు వాటిని ఉల్లంఘిస్తూ ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు కొనుగోలు చేస్తుందా? అనే ఉత్కంఠతో ప్రపంచ దేశాలు కిమ్-పుతిన్ భేటీపై దృష్టి సారించాయి. ఉక్రెయిన్‌పై దురాక్రమణ తర్వాత క్రమంగా ఆంక్షల ఛట్రంలో ఇరుక్కుంటూ.. భద్రతామండలిలో అధ్యక్ష స్థానంలో మిత్రదేశాలున్న సమయంలో వీటోతో గట్టెక్కుతున్న రష్యా అన్నింటికీ తెగిస్తుందనడంలో పెద్ద అనుమానం లేదని అంతర్జాతీయ సంబంధాల నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయుధాల డీల్ కోసమే కిమ్, పుతిన్ భేటీ అవుతున్నారని అభిప్రాయపడుతున్నారు. కిమ్-పుతిన్ భేటీపై ఇరు దేశాలు ఎలాంటి ప్రకటన చేయడం లేదు. కానీ, ఆయుధాలు, ఆయుధాగారాలతో ముడిపడి ఉన్న అధికారులే కిమ్ బృందంలో ఉండడంతో.. ఆయుధాల డీల్ కోసమే ఈ భేటీ అనే విషయం స్పష్టమవుతోంది. కిమ్ వెంట జో చున్ ర్యోంగ్ ఉన్నారు. ఆయన ఉత్తర కొరియా అధికార పార్టీ నేత. ఆయుధాల విధానాలను ఆయనే రూపొందిస్తారు. దీన్ని బట్టి.. కిమ్-పుతిన్ భేటీ కేవలం ఆయుధాల డీల్ కోసమేనని విశ్లేషకులు చెబుతున్నారు."

**కొరియాకు కావాల్సింది..అన్నపానీయాలే..!**

ఉత్తర కొరియా ప్రస్తుతం దుర్భిక్ష స్థితిలో ఉంది. ఆర్థికంగా తీవ్రస్థాయిలో ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. కొవిడ్ కల్లోలం తర్వాత ఆ దేశం పరిస్థితి ఎంతలా దిగజారిందంటే.. "ఒక్కపూటే భోజనం చేయండి.." అంటూ కిమ్ ఆహారంపై ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో అన్నపానీయాల సరఫరాపై రష్యా నుంచి కిమ్ హామీ తీసుకుని, ఆ మేరకు ఒప్పందాలను కుదుర్చుకుంటారని తెలుస్తోంది. దీంతోపాటు.. శక్తి వనరుల విషయంలోనూ రష్యా సహకారాన్ని ఉత్తరకొరియా కోరుతోంది.

# ఎటుచూసినా శవాలే గుట్టలే..

- లిబియా జలప్రళయంలో 5,300 మంది మృతి

లిబియా : లిబియాలో వరదలు విలయతాండవం చేస్తున్నాయి. ఆ తాకిడికి ఆఫ్రికా దేశం లిబియా అతలాకుతలమైంది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి వరదలు సంభవించాయి. ఆకస్మిక వరదల కారణం తూర్పు లిబియాలో జల ప్రళయం సంభవించింది. ముఖ్యంగా డెర్నా పట్టణం ఈ వరదలకు ఊడ్చిపెట్టుకుపోయింది. ఆ నగరంలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రోడ్లపై ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా శవాలే కనిపిస్తున్నాయి. వాహనాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.

అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఇప్పటి వరకూ ఈ జల ప్రళయంలో సుమారు 5,300 మంది ప్రాణాలు కోల్పోయారు. 10 వేల మందికిపైగా ప్రజలు గల్లంతయ్యారు. ఇప్పటి వరకూ 1,000 మృతదేహాలను గుర్తించి ఖననం చేసినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఈ జల ప్రళయానికి అనేక ప్రాంతాలు పూర్తిగా అతలాకుతలమయ్యాయని.. ముఖ్యంగా డెర్నా నగరంలోనే ఎక్కువగా నష్టం వాటిల్లినట్లు వెల్లడించారు.

డేనియల్ తుఫాన్ ఆదివారం రాత్రి లిబియా తీర ప్రాంతాన్ని తాకింది. కొన్ని గంటల వ్యవధిలోనే తుఫాన్ తీవ్ర రూపం దాల్చింది. వరదల తాకిడికి రెండు డ్యాములు కొట్టుకుపోయాయంటే జల విలయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డ్యాములు ధ్వంసం కాగా అక్కడ్నుంచి పోటెత్తిన వరద



నీటిలో అనేకమంది మధ్యధరా సముద్రంలోకి కొట్టుకుపోయారని అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి.

# 10 అంతస్తుల భవనంలో ఘోర అగ్నిప్రమాదం

- 50 మంది మృతి.. 54 మందికి తీవ్రమైన గాయాలు



హనోయ్ : వియత్నాంలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో డజన్ల కొద్దీ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. రాజధాని హనోయ్‌లోని 10 అంతస్తుల భవంతిలో మంగళ వారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. నైరుతి హనోయిలోని 10 అంతస్తుల భవంతిలో మంగళవారం రాత్రి 11:30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు వియత్నాం అధికారిక న్యూస్ ఏజెన్సీ తెలిపింది. పార్కింగ్ ఫ్లోర్‌లో ముందుగా మంటలు చెలరేగినట్లు వెల్లడించింది. అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు వెంటనే ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు యత్నించినట్లు పేర్కొంది.

ఈ ఘటనలో 50 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించింది. దాదాపు 54 మంది తీవ్రంగా గాయపడ్డారని.. వారందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకూ 70 మందిని సురక్షితంగా రక్షించారు. ఇది చాలా తీవ్రమైన అగ్ని ప్రమాదం అని ఏజెన్సీ పేర్కొంది. కాగా, ప్రమాదం సంభవించిన భవనంలో సుమారు 45 కుటుంబాలు నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# మెక్సికోలో ఏలియన్స్ అవశేషాలు ప్రదర్శన

మెక్సికో : మెక్సికోలో అరుదైన సంఘటన జరిగింది. ఆ దేశ చట్టసభలో ఏలియన్ అవశేషాలను ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో గ్రహాంతర జీవుల ఉనికి గురించి చర్చకు దారితీసింది. రెండు గాజు పెట్టెల్లో ఉన్న ఏలియన్స్ అవశేషాలను మెక్సికో కాంగ్రెస్‌లో ప్రదర్శించారు. జర్నలిస్ట్, యూఫోలజిస్ట్ జైమ్ మౌసాన్ ఈ బాక్సులను తెరిచి చూపించారు. అమెరికన్స్ ఫర్ సేఫ్ ఏరోస్పేస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రియాన్ గ్రేవ్స్, అమెరికా నేవీ మాజీ పైలట్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాగా, ఈ రెండు గ్రహాంతర జీవుల శిలాజ అవశేషాలను వేల ఏండ్ల కిందట పెరూలోని కుస్కో నుంచి వెలికితీసినట్టు మౌసాన్ తెలిపారు. ఇవి మన భూగోళానికి చెందినవికావని అన్నారు. అలాగే గుర్తు



తెలియని ఎగిరే వస్తువు శిథిలాల నుంచి కనుగొన్న జీవులు కూడా కాదని స్పష్టం చేశారు. డయాటమ్ (ఆల్గే) గనుల్లో బయటపడిన శిలాజ అవశేషాలని చెప్పారు.

# వీర మరణం పొందిన ఆర్మీ డాగ్ (కెంట్)



న్యూఢిల్లీ : ఉగ్రదాడిలో జవాన్‌ని కాపాడేందుకు ఇండియన్ ఆర్మీకి చెందిన ఆరేళ్ల కెంట్ శునకం ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాద ఘటన జమ్మూ కశ్మీర్‌లో మంగళవారం (సెప్టెంబర్ 12) చోటుచేసుకుంది. జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరి జిల్లా నార్ల గ్రామంలో మంగళవారం (సెప్టెంబర్ 12) ఉగ్రదాడి జరిగింది. ఈ సమయంలో జరిగిన సెర్చ్ ఆపరేషన్ చేపడుతోన్న బృందం కెంట్ అనే ఆరేళ్ల ఆర్మీ డాగ్‌ను తీసుకెళ్లింది. ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. 'ఆపరేషన్ సుజలిగాల'లో భాగంగా ఓ పొద దగ్గర సైనికుల బృందం కెంట్‌ను అనుసరిస్తోంది. ఉగ్రవాదులను పసిగట్టిన శునకం సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య భారీగా కాల్పుల జరిగాయి. ఈ నేపథ్యంలో పాక్ చెందిన ఉగ్రవాదులు ఓ సైనికుడిని చుట్టు ముట్టింది. వెంటనే కెంట్ వారికి ఎదురుగా వెళ్లి పరుగులు తీసింది. ఈ ఎన్‌కౌంటర్‌లో కెంట్ శునకం తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ ఘటనలో మరో జవాన్ కూడా ప్రాణాలు కోల్పో యాడు. ఓ పాక్ ఉగ్రవాదిని భారత ఆర్మీ మట్టుబెట్టింది.


క్రెడిట్ కొట్టేసి
స్కాం అంటావా?
స్కిల్ డెవలప్మెంట్‌లో
చంద్రబాబు గారి క్రెడిట్ కొట్టేసి,
నా ఘనతే అని
ప్రచారం చేసుకుంటాడు.
Which States With Maximum Supply of Employable Talent?
2016 - 2022
2016 Andhra Pradesh, Uttar Pradesh, Delhi
2017 Maharashtra, Andhra Pradesh, West Bengal
2018 Andhra Pradesh, Delhi Gujarat
2019 Andhra Pradesh, Delhi Uttar Pradesh
2020 Maharashtra, Tamil Nadu Uttar Pradesh,
2019 Andhra Pradesh, Delhi Uttar Pradesh
55.15%
B.E/ B.Tech
NEWSLETTER
NOVEMBER, 2019
ASSOCHAM
INDIA's BEST STATE IN SKILL DEVELOPMENT 2019
మళ్ళీ స్కాం అంటాడు.